చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శుక్రవారం
హైదరాబాద్
07.03.2025

సంపుటి : 15 సంచిక: 178
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV



## మార్చి 21 నుంచి 8వ ఎలైట్ వుమెన్స్ నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

8వ ఎలైట్ మహిళల జాతీయ బాక్సింగ్ పోటీలు.. ఈనెల 21వ తేదీ నుంచి గ్రేటర్ నోయిడాలోని గౌతమ్ బుద్ధా యూనివర్సిటీలో జరగనున్నాయి. యూపీ బాక్సింగ్ అసోసియేషన్, వరల్డ్ బాక్సింగ్ అండ్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వరంలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. 1984, జనవరి ఒకటో తేదీ నుంచి 2005 డిసెంబర్ 31వ తేదీ మధ్య జన్మించిన వాళ్లు మాత్రమే ఈ పోటీలకు అర్హులు. ప్రతి రాష్ట్ర యూనిట్ నుంచి సుమారు 10 మంది బాక్సర్లు పోటీపడేందుకు ఛాన్స్ ఇవ్వనున్నారు. మార్చి 10వ తేదీలోగా ఎంట్రీ ఇవ్వాల్సి ఉంటుంది. మార్చి 15వ తేదీన పేర్లను కన్ఫర్మ్ చేస్తారు.

# ప్రమాదం జరుగుతుందని తెలిసినా సర్కార్ నిజాలను దాచింది

- ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేటీఆర్ సీరియస్
- కార్మికుల ప్రాణాలను నిర్లక్ష్యం చేసిందని ఫైర్



**చట్టం , హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని ముందే రెండు నివేదికలు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మొత్తం కేబినెట్ ఈ ప్రమాదానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ రెండు నివేదికల అంశంపై స్పష్టతను ఇవ్వాలని.. హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.

# సేవ్ తెలంగాణ..సపోర్ట్ బీజేపీ

- ఈ నినాదంతో ముందుకెళ్తాం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ప్రజావిజయంతో మరింత బాధ్యత పెరిగింది
- ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు
- అడుగడుగునా ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలు
- రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్ప
- ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టు
- బీజేపీ స్టేట్ ఆఫీసులో ఎమ్మెల్సీ గెలుపు సంబురాలు



**చట్టం , హైదరాబాద్ :** 'సేవ్ తెలంగాణ, సపోర్ట్ బీజేపీ' అనే నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అడుగడుగునా కాంగ్రెస్ ను నిలదీస్తామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ అభ్యర్థుల విజయం తెలంగాణ సమాజం, ఆత్మబలిదానాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులదలకే అంకితమన్నారు. ఈ విజయాన్ని తాము మరింత బాధ్యతగా భావిస్తూ భవిష్యత్ లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

**మిన్నంటిన విజయోత్సవాలు..**
ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించడంతో గురువారం నగర కార్యాలయంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సంబురాలు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంబురాల్లో గెలిచిన అభ్యర్థులు మల్కా కొమురయ్య, అంజిరెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు, ముమ్మర ప్రచారం నిర్వహించి మోదీ నేతృత్వంలో విజయం సాధించేలా తీవ్ర ప్రయత్నాలు చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి శాలువాలతో పార్టీ వర్గాలు సన్మానించాయి. అనంతరం జరిగిన బహిరంగ సభలో జి. కిషన్ రెడ్డి మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు, పట్టభద్రులు, తెలంగాణ ప్రజలకు బీజేపీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు తెలంగాణ ఉపాధ్యాయులకు, సమాజానికి అంకితమిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంతో అంకిత భావంతో గ్రామస్థాయిలో పనిచేసి గొప్ప ఫలితాలను రాబట్టారన్నారు. బీజేపీకి సంబధించినంత వరకు రెండు స్థానాల్లో ఏకకాలంలో విజయం సాధించడం అభినందనీయమన్నారు. 37 శాతం మంది బీజేపీకి మద్దతు ఇచ్చారన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీ అనే భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే బీజేపీని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**కర్రుకాల్చి వాత పెట్టారు..**
పదేళ్లు తనదే అధికారమని మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. బీజేపీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమబాట పడతామన్నారు. ఇప్పుడిప్పుడే సంస్థాగతంగా మరింత పటిష్టం అవుతున్నామని చెప్పారు. గత నాలుగు నెలలుగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఒకటి రెండు నెలల్లోనూ అన్ని కమిటీలను పూర్తి చేసుకొని రాష్ట్రంలో బలమైన శక్తిగా ప్రజా సమస్యలపై ముందుకు వెళ్లి పోరాడతామన్నారు. ఉపాధ్యాయుల్లో సమస్యలపై తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. బీజేపీ తరపున శాసనమండలిలో అన్ని సమస్యలై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రశ్నిస్తామని అన్నారు. తమ ముగ్గురు సభ్యులు కూడా ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేస్తామని అన్నారు. బీజేపీ కార్యకర్తలను అనేక రకాలుగా వేధించారని ఆరోపించారు. బీజేపీని ఓడించాలని కుట్రలు పన్నినా ప్రజలు తమనే నమ్మి గెలిపించారన్నారు. గెలిచినందుకు అతి ఉత్సాహం ఏమీ లేదని, తమ వంతు బాధ్యత మరింత పెరిగిందని భావిస్తున్నట్లు చెప్పారు. ఎంపీలు 8, ఎమ్మెల్యేలు, 8, ఎమ్మెల్సీలు 3 రానున్న రోజుల్లో పోరాటాలకు సమాయత్తం అవుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సేవ్ తెలంగాణ, సపోర్ట్ బీజేపీ అనే నినాదంతో ముందుకు వెళతామని అన్నారు.

**రెఫరెండమా? వైఫల్యమా? ఆత్మ పరిశీలన చేసుకోవాలి**
కాంగ్రెస్ రెఫరెండమా, వైఫల్యమా? ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా అన్ని హామీలను అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రుల ఆశీర్వాదాలతో గెలిచామని స్పష్టం చేశారు. అవకాశవాదం కోసం కలిసే అలవాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ లకే ఉందని చరిత్ర చెబుతుందని, ఇది నగ్నసత్యమని వారికి జవాబు చెప్పాల్సిన ఖర్మ ఏం పట్టలేదని అన్నారు. వారి అసమర్థతను ఇతర పార్టీలపై రుద్దడం వారికి అలవాటుగా మారిందన్నారు. ఇది సాక్షాత్తూ తెలంగాణ ప్రజల్లో ఈ రెండు పార్టీలపై వస్తున్న వ్యతిరేకత అని గుర్తించాలన్నారు. మూడు రాష్ట్రాలలో ఓడించి ప్రజలు కాంగ్రెస్ కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని చెప్పారు.

**గాలిమాటలకు సమాధానం చెప్పాలా?**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. "సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిది. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి" అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# దర్గా హఠావో.. వేములవాడ బచావో

- హుండీలో చిట్టీలు రాసి వేసిన భక్తులు
- హిందూ భక్తుల నుంచి నిరసనలు షురూ




**చట్టం , వేములవాడ:** ఉత్తర తెలంగాణలో హిందువులు మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తున్నది. వేములవాడ రాజన్న ఆలయంలో ఉన్న దర్గాను తొలగించాలని గత కొన్ని రోజులుగా ఆందోళనలు చెలరేగుతోంది. దర్గా హఠావో.. వేములవాడ బచావో.. అంటూ కొన్ని హిందూ సంఘాలు ఉద్యమం మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వేములవాడ రాజన్న ఆలయంలో ఉన్న దర్గాను తొలగించాలని కోరుతూ హుండీలో "దర్గా హఠావో.. వేములవాడ బచావో" అంటూ చీటీలు రాసి హుండీలో కొందరు భక్తులు వేస్తున్నారు. తాజాగా వేములవాడ రాజన్న ఆలయంలో జరిగిన హుండీ లెక్కింపులో ఈ చీటీలు బయట పడుతున్నాయి. దీంతో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఆలయ సిబ్బంది ఆ చీటీలను తీసేస్తున్నారు. ఇక ఇటీవల లేడీ అఘోరీ ఆలయానికి వెళ్లి దర్గా తొలగించాలని హల్ చల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా హుండీలో వచ్చిన చీటీల్లో దర్గా హఠావో.. వేములవాడ బచావో చీటీలు ప్రత్యక్షం కావడం చర్చానీయాంశంగా మారింది.

# 8 మంది జాడ కోసం కేరళ జాగిలాలు



- ఆర్మీ హెలికాప్టర్లలో తెప్పించిన అధికారులు
- అవసరమైతే రంగంలోకి రోబోలు

**చట్టం , నాగర్ కర్నూల్ :** ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మంది జాడను గుర్తించేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఇందుకోసం కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో రెండు క్యాడవర్ జాగిలాలను తీసుకువచ్చారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్.. విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. 8 మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన బురద, మట్టిని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషిన్(టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు. మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోల సేవలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది.

# 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్ పోస్టులు

- ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం
- మార్చి 12 నుంచి బడ్జెట్ సమావేశాలు
- కొత్త మండలాలకు 217 పోస్టులు
- 10 జిల్లా కోర్టులకు 55 పోస్టులు మంజూరు
- ఫ్యూచర్ సిటీ బోర్డుకు గ్రీన్ సిగ్నల్
- ఉగాది నుంచి 'భూ భారతి' అమలు
- నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ
- కీలక నిర్ణయాలు తీసుకున్న కేబినెట్
- త్వరలో ఢిల్లీ వెళ్లనున్న సీఎం రేవంత్ బృందం



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మార్చి 27వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు.

**వర్గీకరణ ముసాయిదా బిల్లుకు..**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# మాకు ఎమ్మెల్సీ సీటు వస్తది

- అందులో ఎలాంటి అనుమానం లేదు
- సీపీఐ నేత నారాయణ కామెంట్స్



**చట్టం , హైదరాబాద్ :** ఎన్నికలకు ముందే కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం సీపీఐకి ఎమ్మెల్సీ సీటు ఇచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ సిద్ధంగానే ఉందని సీపీఐ నేత నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మా అభిప్రాయాన్ని వివరించామని అన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇటీవల అగ్రరాజ్యమైన అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ విధానాలు ప్రపంచానికి ప్రమాదకరంగా మారాయని అన్నారు. ట్రంప్ విధానాలను ప్రధాని మోడీ వ్యతిరేకించాలని అన్నారు. మరోవైపు ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీపీఐ బృందం కలిసింది. స్వయంగా ఆయన నివాసంలో కలిసి రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. పొత్తు ధర్మంలో భాగంగా తమకు రెండు ఎమ్మెల్సీ పదవులను కాంగ్రెస్ ఇవ్వాల్సి ఉందని, అందులో ఒకటి ఎమ్మెల్యే కోటాలో ఇవ్వాలని కోరారు. గతంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలలో రెండింటిలో ఒకటి సీపీఐకి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ ఇవ్వలేకపోయారు.. ఇప్పుడైనా ఎమ్మెల్యే కోటాలో ఒకటి, ఆ తర్వాత మరొక ఎమ్మెల్సీ తమకు ఇవ్వాలని అడిగారు. సీఎంతో భేటీ అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీల కేటాయింపు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీతో మాట్లాడి నిర్ణయం చెబుతాను అన్నారని కూనంనేని స్పష్టం చేశారు.

# రేవంత్ సర్కారుకు హైకోర్ట్ షాక్

- భూసేకరణకు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించిన కొందరు రైతులు
- లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేసిన న్యాయస్థానం
- తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భూసేకరణ ఆపాలని ఆదేశం



**చట్టం , హైదరాబాద్:** లగచర్ల, హకీంపేటలో భూ సేకరణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. భూ సేకరణపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు భూ సేకరణ చేపట్టవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. భూ సేకరణకు వ్యతిరేకంగా కొందరు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు సంచలన తీర్పు వెలువరించింది. కాగా, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల, హకీంపేట, పోలేపల్లి, రోటిబండతండా, పులిచెర్లకుంట తండాల్లో భూ సేకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. పారిశ్రామికవాడ ఏర్పాటుకు మొత్తం 1177.35 ఎకరాలు సేకరించనుండగా గతంలోనే భూముల సేకరణకు ప్రజాభిప్రాయం చేపట్టారు. హకీంపేటలో మొత్తం 187 మంది రైతుల దగ్గర నుంచి భూ సేకరణ చేపట్టగా.. పట్టా భూములున్న రైతులు మాత్రం భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులు మాత్రం అంగీకారాన్ని తెలిపారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటే మనమేం చేయాలి?




**చట్టం :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటే మనమేం చేయాలి?? అని ప్రశ్నించుకుంటే సమాధానం దొరుకుతుంది. దీనికి ప్రభుత్వంతొ పాటు ప్రజలందరూ సహకరించాలి, స్వచ్ఛంద సంస్థలు ఆర్థికంగా చేయూత నిస్తు అవగాహన కల్పించాలి. ఈ రోజుల్లో సులభంగా వాడడానికి, తక్కువధరలో ఉండే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉదాహరణ ఇడ్లీ తయారీ విషయమే తీసుకుంటే గతంలో బట్టను ఉపయోగిస్తూ ఇడ్లిని తయారు చేసేవారు. కానీ నేడు బట్టకు బదులు ప్లాస్టిక్ కవర్ వాడుతూ ఇడ్లి చేస్తున్నారు. ఎందుకంటే ప్లాస్టిక్ కవర్ అయితే ఖర్చు తక్కువ, మళ్లీ దాన్ని శుభ్రం చేసే పనుండదు, ఒకసారి వాడి పడేస్తే సరిపోతుందని ఇలా తక్కువ సమయములో తక్కువ ధరలో అవుతుంది కాబట్టి వ్యాపారస్తులు ఎక్కువగా వాడుతున్నారు. కాబట్టి పని త్వరగా, సులభంగా అయిపోతుంది. అందుకని వ్యాపారులకు ప్లాస్టిక్ ముఖ్యమైనది గా భావిస్తున్నారు. నిర్దిష్టమైన మైక్రాన్స్ లేని కవర్స్ వాడకాన్ని నిషేధించిన కూడా మార్కెట్ లో చాలా దుకాణాల్లో దొరుకు చున్నవి. అందుకని అమ్మే షాప్ వారితో పాటు తయారయ్యే కేంద్రాల్లో, పరిశ్రమలలో దాడులు నిర్వహిస్తే కొంత అరికట్టవచ్చు. అదేవిధంగా చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపుడుతూ అందుబాటులో ఉంచేలా చూసే బాధ్యత కూడా ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు తీసుకోవలసిన అవసరం ఉంది. బయోడీగ్రేడబుల్గా ఉండే జనపనార, బట్ట, ప్రభుత్వం సూచించిన మైక్రేన్స్ కల్గిన కవర్స్, అన్ని సైజుల్లో సంచులను వాడేలా ప్రోత్సహించాలి. వీటిని రీసైక్లింగ్ చేయొచ్చు మరియు ఎక్కువ సార్లు ఉపయోగించ వచ్చు కూడా. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిట్టినచో, ప్రజలలో అవగాహన పెంచినచో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చు. బ్యాన్ చేశాక కూడా వాడితే లేదా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ముందుండాలి. కొన్నిరకాల పిండి పదార్థాలతో, ప్రమాణాలు ఉన్న పేపర్ తో తినే ప్లేట్లు, స్పూన్లు తయారు చేస్తున్నారు. అలాగే ఆలుగడ్డలతో క్యారీ బ్యాగులు, స్పూన్లు, చిన్న ప్లేట్స్, పిల్లల ఆట వస్తువులు తయారుచేస్తున్న వారికి ప్రోత్సాహం ఇస్తూ వ్యాపారం అయ్యేలా ప్రోత్సహించాలి. కర్రలతో, వెదురు బొంగులతో పర్యావరణానికి హాని చేయని ఇతర పదార్థాలతో తయారు చేసే వాటిని ప్రోత్సహించడం వల్ల ప్రజలకు, పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్లాస్టిక్ ఫ్రీ ఇండియాగా మారాలంటే ప్రభుత్వం చేసే ప్రయత్నాలతోపాటు ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది ఎంత సేపు ప్లాస్టిక్ వాడకాన్ని వ్యతిరేకించడం కంటే ప్రత్యామ్నాయాన్ని చూపెట్టడం ముఖ్యమని గుర్తించాలి మనవంతుగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించుకుందాం... పర్యావరణానికి తోడ్పడుదాం.

**గడప రఘుపతిరావు9963499282**
**raghupatiraog@gmail.com**

## ప్రకృతి ప్రసాదించిన వరం మోదుగు పూలు

- **హోలీలో మోదుగుపూల రంగులు ఓ ప్రత్యేకం**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా బీరవెల్లి గ్రామ పరిసరాల్లో మోదుగ పూలు (పలాష) కోకిలమ్మన లాంటి అందంతో విరబూస్తున్నాయి. వేసవి ఆరంభంలో ప్రకృతి కనువిందుగా చేసి ఈ పూలను హోలీ పండుగలో సహజ వర్ణాల తయారికి వినియోగిస్తారు. హిందువుల పండుగ అయిన హోలీ సందర్భంగా సంప్రదాయంగా మోదుగ పూలను నీళ్లలో ముంచి ఆరబెట్టి పొడిచేసి, వాటి నుండి సహజమైన ఎరుపు రంగును తయారు చేస్తారు. ఈ రంగు చిక్కదనంతో కూడిన అద్భుతంగా తయారవుతుంది రంగుల ఆట ఆడేటప్పుడు దుస్తులపై పడిన శరీరంపై ఎక్కడ పడిన దాదాపు నెల వరకు వెళ్లకుండా రంగు అట్లనే ఉంటుంది ఇది కొన్ని దశాబ్దాల కాలం నుండి పూర్వికులు అప్పుడు కలర్ రంగులు లేకపోవడంతో సహజమైన రంగు లాంటి ఇవే అడవిలోకి వెళ్తే అనేక చెట్లు మనకు ఘనవిందు చేస్తాయి పువ్వులను తెంపి ఒకరోజు మరుగపెట్టి వేడి నీళ్లలో హోలీ రంగుల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యంగా అడవిలో ఉండే బంజరులు కానీ ఆదివాసులు అన్ని సామాజిక వర్గాల వారు ఈ పువ్వులను తెచ్చి రంగులాటలు వాడుకోవడం సహజం ఇప్పటికి కూడా ఈ పూలరంగులను వాడుతున్నారు దీనికంటే రసాయన రంగులు వాడితే కండ్లు, శారీరకంగా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ఇటువంటి సహజ రంగులు వాడితే మనిషికి ఆరోగ్యంగానే కాకుండా హోలీ పండుగ జరుపుకున్నట్లు ఉంటుందని పలువురు చెబుతూ ఉంటారు. ప్రతి ఏటా హోలీ పండుగ దగ్గరపడుతున్న కొద్దీ, ఈ పూలకు ప్రత్యేక గుర్తింపు వస్తుంది. ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు ఈ అందాన్ని ఆస్వాదిస్తూ, సంప్రదాయ పద్ధతుల్లో రంగుల వేడుకను జరుపుకోవాలని పిలుపునిస్తున్నారు.

## కుంటాలలో బీజేపీ విజయోత్సవ సంబరాలు



**చట్టం, కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటల మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ కొమరయ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు కోసం మన ముదురు నియోజకవర్గ శాసనసభ్యులురామా రావ్ పటేల్ నాయకత్వంలో కృషి చేసిన ప్రతి బూత్ కార్యకర్తలకు, ప్రతి గ్రామ బీజేపీ నాయకులకు, ఎమ్మెల్సీ ఇన్చార్జిలకు, ప్రభరీలకు, ఓటు వేసిన పట్టభద్రులకు,ముఖ్యంగా మహిళా పట్టభద్రుల కు, సమాజంలోని చెడును ప్రక్షాళన చేయడం కోసం గురువులుగా ముందుకు వచ్చి టీచర్స్ బిజెపి ఎమ్మెల్సీ కి కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూ ఈ అఖండ విజయిత్సవన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేషెట్టీ అశోక్ కుమార్, మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి సాయి సూర్య వంశీ, సిందే దత్తు పటేల్, జక్కుల గజేందర్, ప్రభాకర్, సత్తయ్య, కల్యాణి గజేందర, గణేష్, శివ, రమణ రావ్, రవి, గజ్జర0, గణేష్, సాయినాథ్ పటేల్, శివాజీ, నారాయణ, గోవింద్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల సంబరాలు



**చట్టం రాజంపేట :** రాజంపేట మండలంలో బిజెపి నేతలు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేషన్ MLC గా అంజి రెడ్డి విజయం సాధించినందుకు గురువారం రాజంపేట మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయనందించిన గ్రాడ్యుయేషన్ ఓటర్లకు బిజెపి కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మల్కా కొమురయ్య, అంజి రెడ్డి విజయం సాధించిన సందర్భంగా అందరూ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఏ ఎలక్షన్ జరిగినా ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. అలాగే వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎలక్షన్లలో బిజెపి కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి, సీనియర్ నాయకులు పిట్ల శీను, BJYM అధ్యక్షులు సతీష్ రెడ్డి, బల్ల కిషోర్, గ్రామ అధ్యక్షులు రాము, సాయి రెడ్డి, రాజిరెడ్డి, అరుణ్ గౌడ్, కమ్మరి నాగరాజు, బాలయ్య సంతోష్, బాల నర్సు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలో పాల్గొన్న మోహన్ రావు పటేల్



**చట్టం, భైంసా :** భైంసా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. జాధవ్ అనిల్ కుమార్ చిన్నమ్మ జాధవ్ వెంకట్ రావ్ సతీమణి జాధవ్ బోజాబాయి పరమపదించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావ్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ పాల్గొన్నారు. నందన్ గ్రామంలోని నివాసానికి వెళ్లి జాధవ్ భోజాబాయి భౌతిక కాయానికి పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం సంతాపం వ్యక్తం చేశారు.

## జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ శాఖ

- **అధికారుల పనితీరు భేష్ అంటూ కలెక్టర్ ప్రశంస**
- **పాపన్నపేట మండలం మిన్పూర్**
- **సబ్ స్టేషన్ ను పరిశీలించిన**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుగురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్బే షన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు . విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలన్నారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన అంటిన అంజిరెడ్డి విజయోత్సవ సంబురాలు



**చట్టం, లోకేశ్వరం :** అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ భాజపా అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించినందుకు ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువారం లోకేశ్వర మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ బొడికే సాయన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో శాసనసభ సభ్యులు పవర్ రామరావు పటేల్ యొక్క నేతృత్వంలో కష్టపడి పనిచేసిన ఇన్చార్జిలకు, కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యొక్క విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయిలకు మరియు తపస్ పాధ్యాయ సంగం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మేదావి, ఉపాధ్యాయ వర్గం ధర్మం వైపు, దేశం కోసం నరేంద్ర మోడీ నాయకత్వంలో నిలబడి పనిచేయడం చాలా శుభ పరిణామం, గర్వకారణమని అన్నారు. రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా అందరూ నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, ఇన్చార్జీలు భూమేష్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇంచార్జి సంటన్న సార్, మాజీ సర్పంచ్ మెండె శ్రీధర్, మాజీ ఎంపీటీసీ, మాజీ మండల అధ్యక్షుడు జయసాగర్ రావు, గడిచాన్ద మాజీ ఎంపీటీసీ జీవన్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి మురళి, నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు సరస్వతి అక్క, లక్ష్మణరావు, రాజశేఖర్, సుదర్శన్, సంతోష్ గౌడ్, సునీల్, మేకల రమేష్, భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పేకాట స్థవరంపై బ్లూ కోర్టు సిబ్బందికి దాడి



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టోని గ్రామం దగ్గర ప్లే కార్డ్స్ ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల్ని బ్లూ కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్ స్వప్న 3638 రజిత తమ విధి నిర్వహణలో భాగంగా పట్టుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు మహిళా పోలీసులకు ప్రతి మహిళ పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్టు ఉమెన్ ద్వారా పర్యవేక్షిస్తూ ఒకరోజు బాలికల వసతి గృహంలో బస చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో విధి నిర్వహణలో భాగంగా బ్లూ కోర్టు టీం పేకాట సవరం పై దాడి చేయగా 942 ఇద్దరూ ఇద్దరు వ్యక్తులు మొత్తం రూపాయలు కలిసి 3500 పట్టుకున్నారు అనంతరం పైసా పట్టణ పోలీసుల కు ఈ కేసును అప్పు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భైంసా పోలీసులు పేర్కొన్నారు పేకటరాయులను అప్పగించి దీనితో జిల్లా ఎస్పీ తీసుకున్న నిర్ణయం చాలా అద్భుతంగా ఉందని ఇటువంటి గతంలో మహిళ పోలీసులకు స్వచ్ఛత లేకపోవడంతో ఇప్పుడు మహిళా పోలీసులతో పాటు బాలికల రక్షణ కోసం ఎల్లప్పుడూ మహిళా పోలీసులు మేము వారికి అండదండగా ఉంటామని ఎటువంటి కార్యకర్తలకు తావివ్వకుండా మేము సిద్ధం అని జిల్లా ఎస్పీ పలు సూచనలతో బ్లూ కోర్ట్ మహిళా రక్షణ కోసం ఈ యొక్క నిర్ణయం చాలా బాగుందని టీం పేర్కొన్నారు.

## కష్టానికి ఫలితం దక్కింది



**చట్టం, తానూరు :** పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిచిన శుభ సందర్భంగా తానురు మండల కేంద్రంలో గురువారం సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ గెలుపుకు ఎమ్మెల్సీ ఎన్నికల ముందు మండలంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కష్టపడి అహర్నిశలు కార్యకర్తలు ఒక సైనికుల పని చేసిన కృషికి ఇద్దరు బిజెపి ఎమ్మెల్సీలు గెలవడంతో ఫలితం దక్కిందని తెలిపారు. సహకరించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపకైలాస్, మాజీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్, దేవదాస్ పటేల్, శికరప్ప, మాధవ్, రమేష్ పటేల్, పోశెట్టి, కృష్ణ,ప్రశాంత్, గణేష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎమ్మెల్సీల గెలుపుతో కాశాయ దళంలో మరింత జోష్



**చట్టం, భైంసా :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడంతో భైంసాలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి ఒకరినొకరు మిఠాయిలు పంచుకుంటూ, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, భైంసా మండల అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, మహాగాం మాజీ సర్పంచ్ రాకేష్, బి.జె.వై.యం. మండల అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని, బలపరిచారని, కాంగ్రెస్ కు ఈ ఎన్నికలు చెంప పెట్టు అన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులంతా బిజెపి వైపు ఉన్నారన్నారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ నాయకత్వంలో ప్రతి ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిందని,రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామన కాషాయ జెండా ఎగురావేస్తామన్నార. ఈ. కార్యక్రమం లోమాజీ వైస్ ఎం. పి. పి. లు నర్సారెడ్డి, గంగాధర్, నాయకులు ప్రతాప్ సింగ్, బాలాజీ పటేల్, నాగన్న, దేవిదాస్, యోగేష్, శంకర్, గంగాప్రసాద్, శ్రీనివాస్, అనిల్ పటేల్, బండుపటేల్, లింగన్న, భోజరాం పటేల్, రామకృష్ణ, దిగంబర్, పోతన్న, మల్లేష్, గంగాధర్, మహేందర్, సంతోష్, పిరాజీ, కుభీర్ మండల సీనియర్ నాయకులు గులాబ్, పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం కొత్త అడుగులు వేస్తున్న పోలీసులు



**చట్టం, బాసర :** జిల్లా ఎస్పి డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా బాసరలో పెట్రోకార్, బ్లూ కొల్ట్ విధుల్లో మహిళా పోలీసులు. విధులు నిర్వహిస్తున్నారు.గురువారం నుండి మహిళా పోలీస్ అధికారులకు, డబ్ల్యూపీసీ లకు వారంలో ఒకరోజు మెన్ పిసితో కలసి పెట్రోకార్ లో గస్తీ ఎమర్జెన్సీ రెస్పాన్స్ బాధ్యతలు నిర్వహించనున్నారు. పెట్రోలింగ్ వాహనంలో పలు కూడల వద్ద మహిళా కానిస్టేబుల్ లు తనిఖీలు నిర్వహించారు. మహిళలు కూడా అన్నీ రంగాల్లో ముందుండాలన్న సదుద్దేశంతో జిల్లా ఎస్పి డా.జి జానకి షర్మిల ఆలోచనతొ నిర్మల్ జిల్లా మహిళా పోలీసులు ఇక నుండి వారంలో ఒక రోజు పెట్రో కార్ డ్యూటీస్ నిర్వహిస్తారని మీడియా సమావేశంలో బాసర ఎస్సై గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆటో యూనియన్ సభ్యులు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకుల విజయోత్సవ సంబరాలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కష్టపడిన ప్రతీ ఒక కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు కార్యకర్తల గెలుపని అన్నారు. బీజేపీకి ఓటేసిన మేధావులకు, ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, నాయకులు పద్మాకర్, నవీన్, నరేందర్, శంకర్ పతి, గిల్లి విజయ్, రాజేష్, మార గంగారెడ్డి, నరేంద్ర చారి, నరేష్, భరత్, విజయ్ తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల విజయం పట్ల బోధన్ పట్టణంలో బిజెపి నాయకుల సంబరాలు



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల జరిగిన కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించిన సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్ (చిన్న), పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, వాసు, పట్టణ కన్వీనర్ గోపి కిషన్, సీనియర్ నాయకులు హన్మాండ్లు చారి, గుంత గంగాధర్, అశోక్ గౌడ్, వేణు, మల్లెపూల గంగాధర్, భూమయ్య, పట్టణ కార్యదర్శి వెండి.గంగాధర్, BJYM పట్టణ అధ్యక్షుడు గౌతమ్ గౌడ్, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు ఏశాల సురేందర్, దళిత మోర్చ పట్టణ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవితం జీవించడానికే.... ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత.. ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు..

- **ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ :పరికిపండ్ల అశోక్.**



**చట్టం,కొత్తగూడ :** జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ప్రముఖ సైకాలజిస్ట్ , ఆత్మహత్యలు నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. గురువారం నాడు కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ జాతరలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెల్దండి వేణు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆత్మహత్యల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలక మారి వెంకటేశ్వర్లు, లైన్స్ క్లబ్ మెంబర్ అనుమాల వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నరసయ్య, విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు ముల్కా కృష్ణమూర్తి, బొమ్మ వెంకటేశ్వర్లు, భరత్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అరణ్యంలో అతివలు..

- అడవికి 'ఆమె' మహారాణి
- అటవీ విద్య, ఉద్యోగాల్లో మహిళల హవా



**చట్టం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** కారడవిలో ఉద్యోగం.. కర్తవ్యంతో పాటు స్వీయరక్షణా ప్రధానమే. వన్యప్రాణుల్ని కాపాడాలి. వేటగాళ్లను ఎదుర్కోవాలి. ఆక్రమణలను అరికట్టాలి. స్మగ్లర్ల నుంచి, కార్చిచ్చు నుంచి అటవీ సంపదను పరిరక్షించాలి. ఎప్పుడు ఎలాంటి ఆపద ముంచుకొస్తుందో తెలియదు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి. రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎప్పుడైనా విధి నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి. పురుషులకే సవాలు వంటి సంక్లిష్టమైన ఈ కొలువుల్లో అతివలు దూసుకుపోతున్నారు. సహనానికి ప్రతీక అయిన మహిళలు బెరుకు లేకుండా అటవీ ఉద్యోగాల్లోనూ రాణిస్తున్నా ఈ నేపథ్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని "చట్టం దినపత్రికలో" అటవీ శాఖలో రాణిస్తున్న అతివలపై మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవశ్యకతపై గ్రౌండ్ రిపోర్ట్... జిల్లాలోని అడవుల్లో పనిచేసే ప్రతి పది మంది బీట్ అధికారుల్లో నలుగురికి పైగా మహిళలే ఉన్నారంటే వీరి ప్రాతినిధ్యం ఏస్థాయిలో ఉందో అర్థమవుతోంది. రేంజి అధికారి, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో), సీఎఫ్, పీసీసీఎఫ్‌తో పాటు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వంటి ఉన్నత హోదాలన్నింటిలోనూ రాష్ట్ర అటవీశాఖలో మహిళా అధికారిణులే ఉన్నారు. ఉద్యోగాల్లోనే కాదు అటవీ ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ విద్యార్థినులు పోటీపడుతూ ఆధిపత్యం సాధిస్తున్నారు. రాష్ట్ర అటవీరంగంలో మహిళా ఉద్యోగుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. రాష్ట్రం నుంచి అటవీ నిపుణుల సంఖ్య పెరగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో సిద్దిపేట జిల్లా అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ) అయిదేళ్ల కిందట ఏర్పాటైంది. ఇందులో బీఎస్సీ, ఎంఎస్సీ ఫారెస్ట్రీ కోర్సులు లతో పాటు పీహెచ్‌డీ కోర్సూ ప్రారంభం అయింది.. ఇంటర్లో 98 శాతం మార్కులు, ఎంసెట్‌లో మంచి ర్యాంకుంటే గానీ ఎఫ్‌సీఆర్ఐలో సీటు లభించట్లేదంటే పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.మరికొందరు కూడా దేశ విదేశాల్లోని వర్సిటీల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఎంపికయ్యారు....మిగతా రంగాల మాదిరిగానే అటవీ శాఖలోనూ మహిళలు పోటీ పడి రాణించటం ఆహ్వానించదగిన పరిణామం... ప్రస్తుతం దేశవ్యాప్తంగా 295 మహిళలు కూడా ఇండియన్ ఫారెస్ట్ సర్వీసులో( ఐఎఫ్ఎస్) లో వివిధ స్థానాల్లో రాణిస్తున్నారు..వారిలో ముగ్గురు (తెలంగాణ, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్) అటవీ సంరక్షణ ప్రధాన అధికారులుగా (పీసీసీఎఫ్) రాణిస్తున్నారు... మహిళల విజయాలను గౌరవించడానికి, లింగ సమానత్వంపై అవగాహన పెంచడానికి మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ అంతర్జాతీయ సందర్భం మహిళల హక్కులను ప్రోత్సహించడానికి మరియు సమాజం, ఆర్థికం, సంస్కృతి మరియు రాజకీయాలకు వారి సహకారాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. మహిళలు ఎదుర్కొంటున్న అసమానతలపై దృష్టిని ఆకర్షించడానికి మరియు వారు సమాన హక్కులు మరియు అవకాశాలను అనుభవించే భవిష్యత్తును ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భం. 1865లో ఇంపీరియల్ ఫారెస్ట్ సర్వీస్ సృష్టించబడినప్పటి నుండి, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ దాని పనితీరు మరియు నిర్మాణంలో ఒక పెద్ద మార్పును చూసింది. 1980లో మొదటిసారిగా ముగ్గురు మహిళా అధికారులను నియమించడం ఇందులో ఒక ప్రధాన మైలురాయి. అప్పటి నుండి, వెనక్కి తగ్గలేదు మరియు మహిళా ఐఎఫ్ఎస్ అధికారుల కేడర్ బలం కేవలం కొద్దిమంది నుండి నేడు 295 మందికి పైగా సేవలందిస్తున్న అధికారులకు పెరిగింది. అటవీ సేవలో శారీరకంగా శ్రమతో కూడిన మరియు పురుషాధిక్యత కలిగిన రంగాల ద్వారా తమను తాము నిరూపించుకోవడంలో కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్న మహిళా అధికారుల పనితీరు ఆదర్శప్రాయంగా ఉంది. స్త్రీ అంటే శక్తి స్వరూపం. ఆమె ఉన్న చోట ఆనందం వెల్లివిరుస్తుంది. ఇంటికి, సమాజానికి వెలుగు మహిళే. నేడు స్త్రీలు అడుగుపెట్టని రంగం లేదు. అన్ని రంగాలలో తమ ముద్ర వేసుకుంటూ పురుషులతో సమానంగా పనిచేస్తూ లింగ సమానత్వ సూత్రాన్ని ప్రోత్సహిస్తున్నారు.. స్త్రీలు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించడంతో పాటు మహిళా సమానత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటాము. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ అసమానతకు వ్యతిరేకంగా స్వరం వినిపించేందుకు ఏర్పాటైన వేదిక. ఇది సమానత్వాన్ని ప్రోత్సహించే ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మహిళల హక్కులను కాపాడేందుకు, ఆర్థిక అసమానత, రాజకీయాల్లో ప్రాతినిధ్యం, లింగ ఆధారిత హింస వంటి సమస్యలను పరిష్కరించడానికి ఈ దినోత్సవం ఎంతో విలువ ఇస్తుంది... ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులను పూర్తిగా సాకారం చేయడంలో ఇంకా ప్రధాన అడ్డంకులు ఉన్నాయి. లింగ సమానమైన భవిష్యత్తుకు అడుగులు వేయడానికి మహిళా దినోత్సవం దారి చూపిస్తుంది.



"మహిళలు రిజర్వేషన్లలోనే కాదు ఓపెన్ కాంపిటీషన్‌లోనూ అటవీ ఉద్యోగాలు సాధిస్తున్నారు. బీట్ అధికారుల్లో 40 శాతం మంది బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీ చదివిన వాళ్లు. కొందరు అప్పటికే ఉన్న ఉద్యోగాల్ని సైతం వదులుకుని అటవీశాఖలో చేరారు. ఎఫ్‌సీఆర్ఐ విద్యార్థినులు జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల్లో పోటీపడి ప్రవేశాలు పొందుతున్నారు".

**కరుణ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, కొత్తగూడ రేంజ్**



"అడవుల్లోకి ఒక్కసారి వెళ్లాలంటేనే భయపడుతుంటాం. అలాంటిది పూర్తిగా అడవులతోనే ముడిపడి ఉండే ఉద్యోగాల్లో చేరేందుకు, అటవీ విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు తమ కుమార్తెలను ప్రోత్సహిస్తుండడం విశేషం. సాధారణ డిగ్రీ, పీజీతోపాటు బీటెక్, ఎంటెక్ చేసిన అమ్మాయిలూ అటవీ ఉద్యోగాలకు పోటీ పడుతున్నారు. ఈ శాఖలో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉండటంతో బీఎస్సీ, ఎమ్మెస్సీ ఫారెస్ట్రీ కోర్సులకు డిమాండ్ పెరుగుతోంది".

**మాధవి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, గూడూర్ రేజ్**



"అటవీ ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే అమ్మాయిలు పెరుగుతున్నారు. నేను హైదరాబాద్‌లో చదివినప్పుడు కోర్సులో భాగంగా దేశంలో రకరకాల అడవులకు తీసుకెళ్లారు. ఫీజు మినహాయింపుతో పీజీ కోర్సులో ప్రవేశం లభించింది. వన్యప్రాణి విద్యకు, పరిశోధనకు డిమాండ్ పెరుగుతోంది. ఉద్యోగ అవకాశాలూ బాగున్నాయి"..

**స్వప్న, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, గూడూర్ రేంజ్**

## ఎంపీ దిష్టిబొమ్మ ను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ చౌరస్తాలో గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తిక యాదవ్ మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడే స్థాయి నీది కాదని తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియోజకవర్గానికి కాకుండా ఉమ్మడి జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టి తనదైన శైలిలో ముద్రను వేసుకున్నారు. గత పది సంవత్సరాలు ఎంపీగా పదవిలో ఉంటూ జిల్లాలో ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో తెలుపాలన్నారు. పార్లమెంట్ సమావేశంలో నిజాంబాద్ జిల్లాఅభివృద్ధి కోసం నిధులు తేకుండా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై మాట్లాడి నైతిక హక్కునీకు లేదని తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను అభివృద్ధి పదంలో నడిపిస్తూ మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి, గుత్ప అలీసాగర్ ప్రాజెక్టుల ద్వారా రైతుల పంటలకు నీరు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టారు. సుదర్శన్ రెడ్డి రాజకీయ జీవితం అంతా కలిపిన ఎంపీ అరవిందు వయస్సు ఉండదని గుర్తు చేశారు. మరోసారి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పై చిల్లర వ్యాఖ్యలు మాట్లాడితే నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీనాయకులు తగు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డి, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ధనుంజయ్, సాయిబాబాగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, పోచయ్య, డీలర్ సాయిలు, అబ్బుల శ్రీకాంత్, మండలం సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ, దగ్గుల శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలు ఘర్షణ ఒకరి మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** పెళ్లి వేడుకల్లో మద్యం తాగి గొడవకు దిగిన వ్యక్తిపై జరిగిన దాడిలో ఒకరు మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో చోటు చేసుకుంది. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మాగి రాములు (45) అనే వ్యక్తి తన బంధువుల ఇంట్లో జరుగుతున్న వివాహానికి మహమ్మద్ నగర్ మండలం పరిధిలోని గాలిపూర్ గ్రామానికి వెళ్లాడు.వివాహ వేడుకలలో రాములు మద్యం సేవించిన అనంతరం గొడవ జరిగింది. గొడవ తీవ్రం కావడంతో అక్కడికి వచ్చిన వారు అతడిపై దాడి చేయడంతో స్పృహ కోల్పోయ్యాడు. భార్య తులసమ్మ బుధవారం అర్ధరాత్రి రాములు ను ఎల్లారెడ్డి ఆసుపత్రిలో చేర్పించగా గురువారం చికిత్సపొందుతూ చనిపోయాడని ఎస్సై పేర్కొన్నారు. మృతుడు రాములు భార్య తులసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు..

## భాజప సంబరాలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఘనవిజయం సాధించినందుకు విజయోత్సవ సంబరాలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భీష్మ పితామహులు భూపతి రెడ్డి, మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా అధికార ప్రతినిదులు కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, కిసాన్ మోర్చా నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు మాట్లాడుతూ, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంజి రెడ్డి, ఘన విజయం సాధించడంతో ప్రతి బిజెపి కార్యకర్త, మేధావి వర్గం పట్టభద్రులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మా గౌరవ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గారి గౌరవ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారి మరియు కేంద్ర పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి గారి ఆదేశానుసారం ప్రతి కార్యకర్త పనిచేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మేధావి వర్గం విశ్వసించే పరిస్థితి లేదని విమర్శించారు. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికొస్తే క్యాండెట్ ని కూడా నిలబెట్టే పరిస్థితి లేదని ఆ పార్టీ గురించి మాట్లాడి టైం వేస్ట్ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులను ప్రలోభ పెట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా పట్టభద్రులు మాత్రం భారతీయ జనతా పార్టీని మాత్రమే విశ్వసించి ఓటు వేయడం జరిగింది ఇక ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రజలు మేధావి వర్గం, రైతులు అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని స్పష్టం అయిపోయిందన్నారు. 47 నియోజకవర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారు. ఉత్తర తెలంగాణ మొత్తం కాషాయం అయిందని అర్థమవుతుందన్నారు. ఇక రాబోయే ఎన్నికల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో కానీ మున్సిపాలిటీ ఎన్నికల్లో గాని భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని అర్థమవుతుంది అని అన్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో 36 వార్డులలో భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని మున్సిపాలిటీ కైవసం చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తప్పకుండా వస్తుందని ఈ సంకేతాలు స్పష్టం చేస్తున్నాయని అని చెప్పారు. . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆకుల శీను, భయవత్ సాయి, మాజీ పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, మాజీ రూరల్ అధ్యక్షులు రోహిత్ రెడ్డి, జాకీర్దర్ శీను, పాన్ శీను, గుగులోత్ తిరుపతి నాయక్, ఖందేశ్ ప్రశాంత్, అల్జాపూర్ రాజేష్, ఎం జె రమేష్, కలిగోట ప్రశాంత్, ఉదయ్, కుంటాల గంగాధర్, చిన్న రెడ్డి, కుమార్, మని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను ఓడించాయి



**చట్టం , హైదరాబాద్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కలిసే కాంగ్రెస్‌ను ఓడించాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ''అభ్యర్థిని పెట్టకుండా బీజేపీతో కలిసి బీఆర్ఎస్ కుమ్మక్కయ్యింది. కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిద్దరు ఎవరికి ఓటేశారో చెప్పాలి. తక్కువ ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఈ ఓటమిపై సమీక్షించుకుంటాం''అని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను ఓడించడానికి బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేశాయన్నారు. పట్టభద్రులకు నైపుణ్యాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ ల విజయం పట్ల సంబరాలు



**చట్టం ధర్పల్లి.;** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ లో అంజిరెడ్డి లో ఎమ్మెల్సీగా విజయం సాధించడం పట్ల ధర్పల్లి మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు జిగ్ర మహిపాల్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు గురువారం స్థానిక గాంధీ చౌక్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. 14 నెలలలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజాగ్రహానికి గురవుతోందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 119 సీట్లలో 100 సీట్లు కైవసం చేసుకుని అధికారం చేతికించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బారాస 10 ఏళ్ల పాలనలో ప్రజలను వంచన చేసి లక్షల కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుంబం వెనుకేసుకుం దని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో కాంగ్రెస్ నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీల అరాచకాలు తెలంగాణ ప్రజలు చూశారని ఇక వారిని తరిమి తరిమి కొడతారని అన్నారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలందరూ బిజెపి వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ మహేష్ కరక గంగా రెడ్డి D.రాజశేఖ దాసు,మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా జాన్కంపేట్, తానాకాలన్ శివారులో గల పోలీస్ ట్రైనింగ్ క్యాంపు వద్ద బుధవారం రాత్రి 7 గంటలకు వాహనదారుడినీ గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. అయితే ఇవాళ పొద్దున సంఘటన స్థనాలని పరిశీలించడానికి నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ వచ్చి అక్కడి పరిస్థితులను గమనించాడు. అయితే లోకల్ పోలీసులు అక్కడక్కడ బారికెట్లు పెట్టడమే కాకుండా. డ్రమ్ములు కూడా పెట్టి వాహనదారులకు జాగ్రత్తలు చెప్పే ప్రయత్నం చేయాలని. అంతేకాకుండా రోడ్డు రవాణా శాఖ వారు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఎక్కడ మలుపులు ఉన్నాయో ఎక్కడ ఎత్తివంతులు ఉన్నాయో గమనించి. అక్కడ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి, డేంజర్ ఇండికేషన్స్ కూడా ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్ అండ్ బి శాఖ కు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాంబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ, ఐరన్ ఇన్చార్జి ప్రాజెక్టు మేనేజర్ వర్ష, ఎటుపల్లి ఏఎస్ఐ ఇలియాస్, కానిస్టేబుల్, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభను విజయవంతం చేయండి... సిపిఐ ఎంఎల్



**చట్టం ధర్పల్లి;** ఈనెల 8న కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు విగ్రహావిష్కరణ, 9న కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని, నిర్వహించే సభలను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి రాగుట్ల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలో సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో 50 సంవత్సరాల పాటు అజ్ఞాత జీవితం గడిపి సమసమాజ స్థాపన కోసం,, బలుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన కామ్రేడ్లకు ఆయన జోహార్లు అర్పించారు. ఖమ్మం సభలకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ జెడ్పిటిసి



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం కేంద్రంలో గురువారం జెడ్పిహెచ్ఎస్, ఎంపిఎస్ బాయ్స్, మరుగుదొడ్ల నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి భూమి పూజ చేశారు. నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వము పాఠశాలలకు ఎటువంటి అభివృద్ధి చేయకుండా కనీసం మరుగుదొడ్లకు మరమ్మతులు నోచుకోలేదని దుయ్యబట్టారు. విద్యార్థులకు సౌకర్యార్థం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల క్రింద జడ్పిహెచ్ఎస్ కంట్రక్షన్స్ మల్టీ టాయిలెట్స్ పాస్ట్ యూనిట్కు రెండు లక్షల రూపాయలు, ఎమ్ పి ఎస్ బాయ్స్ కాంట్రాక్షన్స్ మల్టీ టాయిలెట్స్ ఫాస్ట్ యూనిట్కు రెండు లక్షల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాలుగు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక యాదవ్, సాయిబాబా గాడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీను, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గైనిక్ కిరణ్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గు వెంకటి, రవి, గైని సాయిలు సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ, అబ్బుల శ్రీకాంత్, శివ, గైని శరత్, దగ్గుల శ్రీకాంత్, సమీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆడపడుచు వివాహానికి చేయూత

- పుస్తె మెట్టెలు అందజేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా




**చట్టం, శివ్వంపేట :** శివ్వంపేట మండలం నాను తాండకు చెందిన తేజవత్ లక్ష్మణ్, లక్ష్మి,కూతురు పూజ వివాహానికి ప్రముఖ సంఘసేవకులు, తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి పుస్తె మెట్టలు అందజేశారు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ పేదింటి ఆడపడుచుల వివాహాలకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అన్నారు .శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజల ను తన బంధువులుగా భావిస్తున్నానని, పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా, ఆపదలో ఉన్నట్లు దృష్టికి వస్తే తప్పకుండా ఆదుకుంటానని ఆయన అన్నారు. అనేక సంవత్సరాలుగా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్థిక సహాయాలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దాదాపు అన్ని గ్రామాలలో అక్కడి ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో మంచినీటి బోర్లు కూడా వేయించడం జరిగిందని పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటున్నట్లు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజపేట పద్మ వెంకటేష్, మాజీ సర్పచ్ అశోక్, మాజీ వార్డు సభ్యులు పోచా గౌడ్, వంజరి కొండల్, ముయ్యడి సింహం, దర్శన్, సాధక్, మోహన్ నాయక్,సురేష్ నాయక్, కిషన్ నాయక్, బాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భూమి పూజ..




**చట్టం కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని సదాశివ నగరం గ్రామంలో గ్రామ ప్రజలు, గౌడ సంఘం సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి గురువారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. పురోహితులు నాగరాజు పంతులు శర్మ మంత్రోచ్ఛరణతో నవ గ్రహ పూజ, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**చట్టం, బోథ్ :** సోనాల మండల కేంద్రానికి చెందిన డా. అర్జున్ షిండే కూతురి వివాహం బోథ్ పొచ్చరలో గల సాయి ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు సురేందర్, సదానందం, సంగ్రామ్, రవి, రూపచంద్, నాయకులు రమణ గౌడ్, మెడిచేల్మా ప్రవీణ్, చిలుకూరి భూమయ్య, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, లక్ష్మణ్ లతో పాటు ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు..



**చట్టం బాన్సువాడ :** బీర్కూర్ మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో గత వారం అగ్నిప్రమాదం సంభవించి అగ్నికి 3 ఇండ్లు కాలి బూడిద అవడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది, నిరుపేదలు అయిన పిడుగు శంతవ్వ, సాయవ్వ, గంగామనిలకు 6 వేల రూపాయలఆర్థిక సహాయని యూత్ కాంగ్రెస్ నాయకుడు శశికాంత్ స్థానిక మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి పోచారం భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్ పాటిల్, కొరిమే రఘు, పృథ్వి, రాజు, ప్రశాంత్, బస్వంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నవీపేట్ లో బిజెపి నేతల సంబరాలు



**చట్టం, నవీపేట్ :** ఇటీవల జరిగిన నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ మరియు పట్టుబద్రుల ఎన్నికల్లో మల్కా కొమురయ్య, చిన్న మైల్ అంజిరెడ్డి, విజయం పట్ల గురువారం నవీపేట్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నవీపేట్ బిజెపి మండల అధ్యక్షులు ద్యాగసరిన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టుబద్రుల ఎమ్మెల్సీ రెండు స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించి తీరుతారని దీమా వ్యక్తం చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం చేసుకోవడంలో ముఖ్యపాత్ర పోషించిన ఉపాధ్యాయులకు, పట్టబద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు వంశీ మోహన్ రాధా, శ్రీనివాస్ గౌడ్, గణేష్, మండల ప్రధాన కార్యదర్శిలు రాజేందర్ గౌడ్, ఆనంద్, మోర్చా అధ్యక్షులు రాము, భోజన్న, రాజశేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న సత్రంలో నూతన బాయిలర్ మిషిన్ అందజేస్తాం




**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో గురువారం ఆలయ అన్నదాన సత్రంలో నూతన బాయిలర్ మెషిన్ లకు రెండున్నర లక్షల విలువగల మెషిన్లను విరాళం చేస్తామని వంగూరి గౌతమ్ కుసుమ కుమారుడు వంగూరి రుద్ర విహాన్. లను ఉచితంగా విరాళం చేస్తామని తెలిపారు. మొదటి విడత గా బాయిలర్ మెషిన్ ఎస్ ఎస్ ఫ్యాబ్రికేషన్ హైదరాబాద్ వారికి మమ్మాయి సచిన్ ఆధ్వర్యంలో యాభై వేలు నగదు రూపంలో అందించిన దాత.... పనులు అయ్యాక పది రోజుల్లో మిగతా రెండు లక్షల రూపాయలు అందిస్తామని వారు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు

- **శంకరపట్నంలో బిజెపి నాయకుల సంబరాలు**



**చట్టం :శంకరపట్నం :** ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి,ఘన విజయం సాధించడంతో గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, టపాకాయలు కాల్చి మోడికి మద్దతుగా నినాదాలు చేశారు. భాజాపా నాయకులు ఉత్సాహంతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమీర్ రెడ్డి,నాయకులు రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బిజిలి సారయ్య, కనకం సాగర్, మందాడి జగ్గరెడ్డి, పడాల వెంకటలక్ష్మి, జంగ జైపాల్, చుక్కల శ్రీకాంత్, చెర్ల శ్రీనివాస్, పెసరి వీరార్జున్, బొజ్జ సాయిప్రకాష్, దాసరి సంపత్, జానపట్ల రాజిరెడ్డి, సుదగోని శ్రీనివాస్, బోడ తిరుపతి రెడ్డి, పోతునూరి రాజు, కొండల్ రెడ్డి, వెంగల ప్రవీణ్, రాజేందర్, ప్రశాత్, మెడిశెట్టి రాజేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణీ



**చట్టం :** శంకరపట్నం : శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన కుర్రే రమ రాజయ్య కుమార్తె వివాహం మెట్ పల్లి గ్రామానికి చెందిన బాకారపు స్వరూపప్రభాకర్ ల కూతురుల వివాహం గురువారం వేరు వేరుగా జరగగా రెండు వివాహాలకు కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు కరీంనగర్ డైరీ అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ రెడ్డి ఐలయ్య, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం వహించేలా చట్టం తేవాలి

- **వికలాంగుల సాధన కోసం లక్ష సంతకాల సేకరణ**
- **రాష్ట్ర బడ్జెట్లో 5 శాతం నిధులు కేటాయించాలి**
- **NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**




**చట్టం నవీపేట్ :** బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ కమిటీ విస్తృతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా అధ్యక్షులు ఏ రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వికలాంగులకు స్థానిక సంస్థలు ప్రతినిత్యం కోసం అసెంబ్లీలో చట్టం తేవాలి అని అన్నారు. వికలాంగుల సాధన కోసం లక్ష సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని అన్నారు. 2012 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతురని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలానే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు2015డిసెంబర్ 3న అర్భటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధులు బడ్జెట్లొ ఎందుకు కేతాయించలేదని అన్నారు.202526 కేంద్ర బడ్జెట్లొ వికలాంగులకు మొండి చెయ్యి చూపినరాని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లొ వికలాంగుల సంక్షేమనికి 0.025 శాతం కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 202021లో 64శాతం, 202122లొ 86శాతం, 202223లొ 79 శాతం, 202324 లొ 93 శాతం విడుదల చేయకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు మోడీ ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు. వికలాంగుల కోసం అమలావుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిందని అన్నారు. స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషను ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు మరింత తగ్గించడం ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు 202223లొ 250.39 కోట్లు, 202425లొ 135.33 కోట్లు కేటాయిస్తే 202526 బడ్జెట్లొ 115.10 కోట్లకు తగ్గించరని అన్నారు. గత బడ్జెట్లొ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు 758.01 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్ లొ 741.80కోట్లకుతగ్గించారు. మానసిక వికలాంగుల కోసం అమలవుతున్న తెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కోసం గత బడ్జెట్ లొ 90 కోట్లు కేటాయిస్తే 202526 బడ్జెట్ లొ 79.60 కోట్లకు తగ్గించారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను విస్మరించరని అన్నారు.,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం (IGNDPS) కు కేటాయింపులను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిరకరించిందని ప్రశ్నించరు వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మంది వికలాంగులకే వర్తించే ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ స్కీం పథకంను వికలాంగులందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె రాష్ట్ర బడ్జెట్ లో వికలాంగులకు 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. NPRD రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వరాజు, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు గైని రాములు, కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ* తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు, 32 జిల్లా పరిషత్లు ఉన్నవి. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి మరియు మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి, ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము అని అన్నారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి ,మండల ప్రజా పరిషత్ లలో 1080మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు(నామినేట్ ) ప్రతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బి సంగప్ప, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు SK నజీర్, రాకేష్, సాయమ్మ, ఎల్లయ్య గోపాల్ యాదవ్ చింటూ సాయిలు లక్ష్మణ్ హరీష్, అడప బోర్ర సాయిలు, లకన్ కృష్ణ రాజు, ప్రకాష్ పటేల్, పాండు గింజ ఎల్లయ్య కల్పనా కుమారి సాగర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది' లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చట్టం,కొత్తగూడ :** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వయం ప్రణాళిక, పాఠ్యాంశ పునశ్చరణతో పాటుగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పొగుళ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ అన్నారు... గురువారం నాడు పాఠశాల ఆవరణంలో 10వ తరగతి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థులు 10వ తరగతిలో పాసైతేనే జీవితంలో మెరుగైన స్థితిలో ముందుకు సాగుతారని తెలిపారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో వనరులు మెరుగు పడ్డాయని, తన శిష్యుడు ఉన్నత స్థానానికి వెళితే గురువులు ఎంత గౌరవంగా భావిస్తారో, అదే ఫెయిలైతే అంతే అవమానంగా భావించాలన్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేశామని సూచించారు...ఉత్తమ ఫలితాల కోసం ఎక్కువగా స్లిప్ టెస్టులు, మాక్ టెస్టులు నిర్వహించి వాటిపై రివిజన్ చేస్తే విద్యార్థులకు ఫైనల్ పరీక్షల భయం పోతుందన్నారు. రివిజన్ చేస్తే విద్యార్థులు మరిచిపోరని తెలిపారు. ప్రాక్టీస్ ఎక్కువగా చేయించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు... ఈ కార్యక్రమంలో నెల్లుట్ల భాస్కర్, వాసం నరసయ్య, సుమన్, సుధాకర్, ఎండి పాషా మియా, రాంబాబు, మదన్మోహన్, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు



**చట్టం, సిద్ధిపేట (దుబ్బాక) :** ఇటుక బట్టీల్లో, రైస్ మిల్లులో, ఇతర బహిరంగ ప్రదేశాల్లో బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం దుబ్బాక పట్టణ శివారులోని ఇటుక బట్టీలను, దానితోపాటు మల్లన్న సాగర్ ఉపకాల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలలను పనిలో కాదు బడిలో ఉంచాలని, నిబంధనల ప్రకారం కార్మికుల పిల్లలను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ఇటుక బట్టి నిర్వాహకుల దేనన్నారు. యాసంగి పంటల కోసం మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన నీటితో ఉప కాలువల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని, కాలువల్లో చిన్నారులు, యువకులు ఈత కోసం దిగి, వారి తల్లిదండ్రులకు గర్భశోకం మిగల్చవద్దన్నారు. దుబ్బాక శివారులో ఉన్న ఉప కాలువల్లో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా కొంతమంది చిన్నారులు, యువకులు ఈత కొడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చిన్నారులు, యువకుల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గుర్తించాలని, ఎలాంటి జాగ్రత్తలు లేకుండా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగి, చిన్నారులు ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. వేసవిలో ఇళ్లకు తాళాలు వేసి, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటిలో నగదును, విలువైన బంగారు ఆభరణాలను ఉంచకుండా, బ్యాంకులోని లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటికి తాళాలు వేసి, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## మనోహరాబాద్ మండలంలో ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



**చట్టం, శివ్వంపేట :** గత నెల 27వ తేదీన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ టీచర్ ఎమ్మెల్సీ గా మల్కా కొమురయ్య అదేవిధంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజి రెడ్డి, గెలుపొందిన సందర్భంగా గురువారం నాడు మనోహరాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్, ఆధ్వర్యంలో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, ఓబిసి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, సంద ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు పాగాల అజయ్ కుమార్, కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తలారి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్ ,సాయి కిరణ్ గౌడ్, నారం రాజు, మామిళ్ళ ప్రణయ్, ఎర్ర కృష్ణ, మింగేడి కిరణ్, ఏమ నాగరాజు, కర్రె కనకరాజు, నాగేందర్ ముదిరాజ్, చల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ధర్మపురి మున్సిపల్ కమిషనర్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హైబిజ్ అవార్డుకు ఎంపికైన ఎస్ హెచ్ జి సభ్యురాలు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఈనెల మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా ప్రధానం చేసే 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్ పట్ల గ్రామానికి చెందిన శ్రీ వినాయక మహిళా స్వయం సంఘ సభ్యురాలు సంఘెం పుష్పలతకు పాడి ఉత్పత్తులు, చీరలు, మహిళా ఉత్పత్తులను తయారు చేసినందుకు గానూ ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా హైబిజ్ అవార్డు లభించింది. ఈ నెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో డిఆర్డిఓ విజయలక్ష్మితో కలిసి ఆమె రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత సెక్యూరిటీ సైబర్ పై విద్యార్థులకు క్విజ్ పోటీలు

- **గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం**



**చట్టం, దస్తురాబాద్;** జిల్లా యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సి ఎఫ్ ఎల్ వాలంటీర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ




**చట్టం :శంకరపట్నం :** ఈనెల 16న తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ మహాసభ బద్దం ఎల్లారెడ్డి భవన్ గణేష్ నగర్ కరీంనగర్ లో జరగనుందని ఈ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గన్నవరం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమట్ల సమ్మయ్య హాజరవుతారు. శంకరపట్నం మండల కేంద్రంలోని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ సభ్యులు కార్మికులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నం సదానందం, గోదారి లక్ష్మణ్, మహేశ్వర్, రాజయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## మూడు వాహనాలను ఢీ కొట్టి పల్టీ కొట్టిన కారు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం తాడికల్ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన వివరాలు వరంగల్ కు చెందిన భూపాల్ రెడ్డి,తన కారులో వరంగల్ నుండి కరీంనగర్ పెళ్లి వేడుకలకు వెళ్లి తిరిగి వరంగల్ కు బయలుదేరాడు. తాడికల్ వచ్చేసరికి బైకును ప్యాసింజర్ ఆటో, టాటా ఏసీ వాహనంను ఢీ కొట్టి రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది. కారు లోపల బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్ రెడ్డి సుష్మ సుజాత, మానస, రమాదేవిలకు గాయాలైనాయి. టాటా ఏసీ వాహనం రాజమల్లు కు గాయలైనాయి.

**ద్విచక్ర వాహనదారుడు సతీష్,కు గాయాలు.**

ప్యాసింజర్ ఆటో డ్రైవర్ కు తలకు కాలుకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
07.03.2025


# "ఖని "లో న్యాయవాదుల విజయోత్సవ సంబరాలు..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో అంజిరెడ్డి గెలుపు
- స్వీట్లు పంచిన న్యాయవాదులు



**చట్టం, రామగుండం :** ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ న్యాయవాదుల లీగల్ సెల్ సీతకారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని కోర్టు సముదాయంలో బిజెపి లీగల్ సెల్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కోర్టు పోలీసులకు, కక్షిదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టు గేటు ఆవరణలో బాణాసంచా పేల్చారు. అనంతరం న్యాయవాది సీతకారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించినందుకు అందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రులు టీచర్స్ మేధావులు అందరూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చక మన రాష్ట్రంలో ఇచ్చిన ఆరు హామీలు అరకొరగా నెరవేరుస్తూ, గత 14 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన వ్యవహార శైలి పట్టభద్రులకు, మేధావులకి నచ్చకపోవడంతో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించారని, మేధావి లోకమంతా కూడా ఈరోజు బిజెపి వైపు చూస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలు మన భారత ప్రధాని భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీని విశ్వగురువుగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే పెద్దన్నయ్యగా పిలువబడుతున్న నరేంద్ర మోడీని ఆయన నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధికి పట్టం కడుతూ మేధావులందరూ బిజెపి పార్టీకి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తోడ్పడుతూ వీరంతా ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం కావాలని కోరుకుంటూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వరుసగా అంచలంచలుగా అన్ని రాష్ట్రాలు కైవసం చేసుకుంటూ వస్తున్న తరుణంలో కేవలం దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు రాష్ట్రాల మినహా ఇతర కొన్ని రాష్ట్రాలు మొత్తం బిజెపికి పట్టం కడుతున్నాయని, దేశం మొత్తం కాషాయం మాయం కావాలని కోరుకుంటున్నారని న్యాయవాది చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బల్మూరి అమరేందర్రావు జిల్లా బిజెపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగ అంజయ్ కుమార్ ఇందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకం శ్రీధర్ గోదావరిఖని బార్ సభ్యులు బిజెపి లీగల్ సెల్ బాధ్యులు ఆరే మధు ఎడారి సురేష్ ప్రవీణ్ కుమార్ సతీష్ రెడ్డి పాత అశోక్ మచ్చ రామస్వామి సుంచు తిరుపతి రామకృష్ణ వెంకటేష్ తిలక్ మహిళా న్యాయవాదులు ప్రసన్న అంజలి లావణ్య మానేశా సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా విజయం బిజేపి దే..!




**చట్టం రామగుండం :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ విజయం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి నాయకత్వంలో పట్టభద్రుల అభివృద్ధికి BJP నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సాహాన్ని ప్రదర్శించారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్, క్యాతం వెంకటరమణ, పంగ రవి, మామిడి వీరేశం, తోట కుమారస్వామి, అందె రాజకుమార్, దాసరి ఉషాలు, మెరుగు శ్రీనివాస్, బూడిద రమేష్, జక్కుల ప్రవీణ్, కుర్ర రాజేందర్, అంకర్ భరత్, భాషబోయిన వాసు, గంగరాజు, మాదారబోయిన రాకేష్, సాయి పవన్, ఆకాష్, హర్ష, బియ్యాల మహేందర్, భాస్కర్, జక్కుల పద్మ, అపర్ణ,గడ్డం శ్వేతప్రియ, పట్టభద్రులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి ... ఎస్ ఎఫ్ ఐ




**చట్టం / పరకాల :** పరకాల పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ విజేతల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంగానే ప్రతి సంవత్సరం టెన్త్ టాలెంటెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల ఆశయాలను గురువుల ఆధ్వర్యంలో చదువుకొని పైకెదగాలని అన్నారు సమాజంలోని సామాజిక రుగ్మతలకు అసమానతలకు వ్యతిరేకంగా వాటి పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న శారద హై స్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీకి మరియు రెండవ బహుమతి మల్కాపేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థి కే శ్రీజ లకు శాలువాతో సత్కరించి ఎగ్జామ్ ప్యాడ్ మరియు షీల్డ్ ను బహూకరించారు అలాగే పాఠశాల స్థాయి లో పాల్గొన్న వివిధ విద్యార్థులకు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎల్ సిరి, ఎస్స్ .ర్ స్కూల్ టి దీప్తి, గర్ల్స్ హై స్కూల్ కీర్తన, ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ ఎం త్రివేణి, శారదా స్కూల్ షేక్ హసన్, బాయ్స్ హై స్కూల్ రవితేజ, బాలాజీ స్కూల్ నుండి జి. సాయి దృతి మరియు చైతన్య స్కూల్ నుండి రక్షిత లను గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధు చేతుల మీదుగా అలాగే పాఠశాల ఉపాధ్యాయుల చేతులమీదుగా ఎగ్జామ్ ప్యాడ్, షీల్డ్ లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ అలాగే ఉపాధ్యాయులు పుష్ప, రమాదేవి, సాంబయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదు



**చట్టం రామగుండం :** యూనియన్ నాయకుడిచ్చిన పిలుపును ఆర్ఎఫ్సిఎల్ కార్మికులు వ్యతిరేకిస్తూ ఈ యొక్క టోకెన్ సమ్మెలో కార్మికులు ఎవరు పాల్గొనడం లేదు. రామగుండం శాసనసభ్యులు ఆర్ఎఫ్సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆర్ఎఫ్సిఎల్ కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వారి పట్ల పూర్తి విశ్వాసం ఉంది. ఆర్ఎఫ్సిఎల్ కార్మికులందరికీ గతంలో ఇదే నాయకుడు మా కార్మికులను పేరు చెప్పి మమ్మల్ని దోచుకున్నాడు ఇదే కార్మిక నాయకుడు ఇదే కాంట్రాక్టుల వద్ద నెల నెల జీతం తీసుకున్న వ్యక్తి గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే కోరుగంటి చందర్ వద్ద కార్మిక సమస్యలు పరిష్కరిస్తానని మమ్మల్ని అడ్డం పెట్టుకొని లక్షలాది రూపాయలు దోచుకున్నాడు. ఈరోజు కార్మికులంతా శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ వెంట ఉన్నారు. అంబటి నరేష్ అనే వ్యక్తి యొక్క స్వలాభం కోసం, ఉనికిని చాటుకోవడం కోసం ప్రతిపక్షాలతో కుమ్మక్కై ఆడుతున్న నాటకాలు ఇప్పటికే ఈ నాయకుని నమ్ముకొని కార్మికులంతా మోసపోయారు. ఈ యొక్క వ్యక్తి ఇచ్చినటువంటి టోకెన్ సమ్మెను ఇక్కడి కార్మికులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు పరిగణలోకి తీసుకోవడం లేదు.కార్మికుల పక్షాన కార్మిక సమస్యల పైన అవగాహన ఉన్నటువంటి వ్యక్తి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పై పూర్తి విశ్వాసంతో ఆర్ఎఫ్సిఎల్ కార్మికులంతా ఉన్నారు.


## ఛలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరించిన గుడికందుల రవి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో మార్చి 27న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్నటువంటి విద్య ను కేంద్రీకరణ దిశగా తీసుకువెళుతూ దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని, రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీలను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనని ఆగ్రహించారు. 1956న పార్లమెంట్ యూజీసీని ఏర్పాటు చేసినప్పుడు విశ్వవిద్యాలయాలలో యూనివర్సిటీల ప్రమాణాలను నిర్ధారించడానికి అదేవిధంగా యూనివర్సిటీల సమన్వయానికి నిధులు, పరిశోధనా ప్రమాణాలు నిర్ధారించడానికి మెరుగుపరచడానికి ఏర్పాటుచేసిన యూజీసీ కృషి చేయాలని చట్టం స్పష్టం చేస్తుంది. కానీ నేడు వైస్ ఛాన్సలర్ నియామకంలో అర్హతలు సవరిస్తూ కొత్త ప్రతిపాదన తెచ్చే అధికారం యూజీసీకి లేదని యుజిసి తెచ్చిన చట్టరీత్య చెల్లుబాటు అయ్యే అధికారం లేదని, కానీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ముసాయిదాను విద్యార్థి లోకం తిప్పికొట్టాలని ఇది ప్రైవేటు యూనివర్సిటీల ప్రోత్సాహకానికి బ్యూరోక్రాట్లు, పరిశ్రమలకు సంబంధించిన వారిని విసిలుగా నియమించే విధంగా నిబంధనలను సడదింపు చేయటం దుర్మార్గమని ఇది యూనివర్సిటీ విద్యా ప్రమాణాలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుందని, ఉన్నత విద్యను కేంద్రం గుప్పెట్లో పెట్టుకొని కేంద్రీకృతం చేసి వ్యాపారమయం చేసే ఎత్తుగడను తిప్పి కొట్టాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాలని, వ్యవస్థ పట్ల, దేశ అభివృద్ధి పట్ల విద్యార్థులు దీన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు పోరాటాలకు సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు, అనంతరం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ గా మార్చి 27 న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సతీష్, జిల్లా నాయకులు కృపాకర్, ఉపేందర్, అభిలాష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే ప్రదేశం లో భద్రత అవసరం

ఆధునిక కాలంలో మన జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి.మానవ జీవితంలో వేగం పెరిగింది.నలుగురు కలిసి మాట్లాడుకునే పరిస్థితి లేకుండా పోయింది.ఇదే క్రమంలో వ్యక్తిగత భద్రత తగ్గుతుంది.పనిచేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి ప్రతిఏటా మార్చి 4 న జాతీయ భద్రతా దినోత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా "నేషనల్ ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ క్యాంపెన్" మార్చి 4 నుండి వారంరోజులు చేపట్టతారు. ఉద్యోగులు, సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో, వృత్తుల్లో భద్రత, ఆరోగ్య రక్షణను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడం ఈ క్యాంపెన్ లక్ష్యం. భారత ప్రభుత్వం, శ్రామిక మంత్రిత్వ శాఖ(లేబర్ మినిస్ట్రీ) 1966 మార్చి 4వ తేదీన జాతీయ భద్రతా మండలి(నేషనల్ సేఫ్టీ కౌన్సిల్)ని స్థాపించింది. భద్రత, ఆరోగ్యం పర్యావరణాలపై అవగాహన పెంపొందించడం ఈ మండలి లక్ష్యం. సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సెమినార్లతో పాటు సేఫ్టీ ఆడిట్లు వంటి కార్యక్రమాలను ఈ మండలి నిర్వహిస్తుంది.భద్రతా మండలి అధ్వర్యములోనే " రహదారి భద్రతా దినోత్సవాలు , అగ్నిమాపక వారోత్సవాలు , ప్రపంచ పర్యావరణ దినోత్సవాలు " నిర్వహిస్తారు . ప్రతిరోజూ పత్రికల్లో కనిపించే వార్త రోడ్డు ప్రమాదం . మన దేశములో ప్రతియేటా దాదాపు 60 వేల మంది లక్ష మంది వరకు రోడ్డు ప్రమాదాలకు గురుయైమరణించడం ,తీవ్రముగా గాయపడడం జరుగుతున్నది .ఈ రోడ్డు ప్రమాదాలలో అత్యధికం మానవ తప్పిదాలవల్ల జరుగుతున్నవే. వాహనదారులు అతివేగంగా నడపడం , రహదారుల మీద నడిచేవారు చూపే నిర్లక్ష్యం వంటివి ఈ ప్రమాదాలను సృష్టిస్తున్నాయి. వీటితో పాటుగా కర్మాగారాలలో జరిగే ఇతర ప్రమాదాలు , అగ్నిప్రమాదాలు వంటివి నిత్యం సంభవిస్తున్నాయి. పనిచేసేందుకు వెళ్ళినవారు తిరిగి క్షేమంగా ఇండికి వస్తారో ... రారో అన్నఆందోళనతో కుటుంబ సభ్యులు బతకాల్సివస్తుంది. కుటుంబ పెద్దకు ప్రమాదము జరిగినా, ప్రమాదములో మరణించినా ఇక ఆ కుటుంబము మొత్తము కోలుకోని విధంగా దెబ్బతుంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భద్రతను పాటించాలి . ప్రతి కార్మికుడూ తాను తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటే , సూచించిన పద్దతులను పాటిస్తే ప్రమాదాలు సంభవించవు .స్వాతంత్రం రాకముందు మన దేశములో పారిశ్రామికీకరణ అంతంత మాత్రమే.ఆ తరువాత పెరిగిన పరిశ్రమలతో పాటు ప్రమాదాలూ పెరగడం మొదలైనది . ప్రముఖ పారిశ్రామిక కేంద్రము ముంబైలో కార్మికుల భద్రత గురించి చర్చ 1962లో మొదలైనది .1962 లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశములో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ఆంశాల మీద చర్చ జరిగింది . ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే ప్రచారము అవసరమని , అందుకు దానిని నిర్వహించడానికి , కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచేందుకు ప్రబుత్వపరంగా ఒక సంస్థ అవసరమని గుర్తించారు . ఆ తర్వాత పారిశ్రామిక భద్రత మీద తొలి సమావేశము 1965 లో ఢిల్లీ లో నిర్వహించారు . కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు , కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు , పలు సంస్థలు పాల్గొన్న ఆ సభలో జాతీయ , రాష్ట్ర స్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. డిసెంబర్ లో ఆ సమావేశము జరుగగా .. మార్చి 04 1966 న జాతీయ భద్రతామండలి రూపు దిద్దుకున్నది . కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ మండలి ప్రారంభమయిన మార్చి 04 నే జాతీయ భద్రతా దినోత్సవంగా జరపాలని నిర్ణయించారు . ఆ రోజు నుండి వారం రోజులు పాటు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు . స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఈ సంస్థ భద్రత , ఆరోగ్యము , పర్యావరణ అంశాలను దేశములోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం ప్రధాన లక్ష్యం గా పెట్టుకుంది . పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం రెండవ లక్ష్యము . భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింపచేసేందుకు ఈ సంస్థ కృషిచేస్తుంది. ప్రతి పనిలోను ఏదో ఒక ప్రమాదము పొంచివుంటుంది . కొన్ని రకాల ప్రమాదాలు ముందుగా పసిగట్టలేము. కానీ ప్రమాదాలలో అధికశాతము అజాగ్రత్తవల్ల సంభవించినవే. అవి రహదారి ప్రమాదాలైనా, పారిశ్రామిక ప్రమాదాలైనా ఒకటే నానాటి ప్రమాదాల సంఖ్య పెరుగున్నందున పారిశ్రామిక, రహదారి భద్రతల మీద దృష్టి పెంచారు.



**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**
**భద్రత వారోస్త్యవాల సందర్భముగా**

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**చట్టం /హనుమకొండ :** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం సందర్శించారు. హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి బాలికల జూనియర్ కళాశాల, హనుమకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెజోనేన్స్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో చేసిన తాగునీరు, తదితర ఏర్పాట్లను గురించి అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## కేసుల ఆన్లైన్ ఫైలింగ్ గురించి శిక్షణలో జిల్లా ప్రధానన్యాయమూర్తి నారాయణ బాబు





**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు. రిసోర్స్ పెర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ న్యాయవాదులు ఆనంద రావు కనపర్తి కవిత రవీందర్ రజినీకాంత్ ఎన్. ప్రశాంత్, ములుగు కోర్టు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి జారిపడ్డ గీత కార్మికుడు



**చట్టం /పరకాల:** పరకాల నియోజవర్గం నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మార్గ సమ్మయ్య (48) వృత్తి రీత్యా గౌడ కులస్తుడు. రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశత్తు మోకు జారడంతో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గౌడ సంఘం సభ్యులు రాయపర్తి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు మార్క తిరుపతి హుటాహుటిన క్షతగాత్రుడిని పరకాల ఆస్పత్రికి తరలించారు. తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైన మార్క సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,



**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ సోదరుడు పోసాని సాయికుమార్ సింధు భార్గవి వివాహ వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ ఆనే గౌని శ్రీకాంత్ గౌడ్, నాచారం మల్లాపుర్ లో గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.


## 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఆర్ జి 1 ఏరియాలో మహిళలకు వివిధ ఆటల పోటీలు**




**చట్టం రామగుండం :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా 1 ఆధ్వర్యంలో స్థానిక గోదావరి ఖనీ ప్రాంగణం, జీఎం కాలనీలో మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించటం జరిగింది. ఇట్టి ఆటల పోటీలు ఆర్ జి 1 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ పోటీలకు ఆధిక సంఖ్యలో మహిళలు ఏంతో ఉత్సాహంగా పోటాపోటిగా ఆడటం జరిగింది. వివిధ రకాల ఆటల పోటీలు పిరమిడ్ విత్ గ్లాస్ ,బాల్ ఇన్ బాస్కెట్ , లెమన్ ఇన్ స్పూన్ , మ్యుజికల్ చెయిర్, సుదిలో దారం, (త్రోబాల్, బాంబ్ ఇన్ దిసిటి ఆటలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవమును తేదీ. 08.03.2025 రోజున ఉదయం ఆర్.సి.ఓఎ క్లబ్ లో బహుమతుల ప్రధానోత్సవం చేయటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆర్ జి 1 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ తెలిపారు . ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా జాయింట్ సెక్రటరి బీనాసింగ్, సీనియర్ పిఓ లు హనుమంతరావు, శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేశ్, సేవా కోఆర్డినేటర్ తిరుపతి మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు నా లక్ష్యం : ఇంచార్జి పూజల హరి కృష్ణ



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** గురువారం రోజున సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం బద్దిపడిగ గ్రామ శివారు లో ఉన్న శ్రీ రాజా రాజేశ్వర దేవాలయంను దర్శించుకొని ప్రత్యేక పూజల చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ, ఈ సందర్బంగా హరికృష్ణ రాజ రాజేశ్వరుని ఆశీస్సులు తెలంగాణ ప్రజల పై మరియు సిద్దిపేట నియోజకవర్గ ప్రజల పై ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కాంగ్రెస్ రేవంత్ అన్న ప్రభుత్వం లో అన్ని వర్గాల వారు సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పట శంకర్, సీనియర్ నాయకులు దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, ఇమ్రాన్, పవన్, భాస్కర్, శ్రీకాంత్, తదితరులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్లో దుమ్ము లేపుతున్న రోడ్డు..



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో జుక్కల్ నుంచి దోస్పల్లి మీదుగా డోన్ గావ్ వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే పనులు జరుగుతున్న క్రమంలో ప్రతిరోజు కంకరపై నీళ్లతో క్యూరింగ్ చేయకుండా అలాగే వదిలేశారు దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వాపోతున్నారు దుమ్ము కళ్ళు ముక్కు నోటిలో చేరడంతో పలు ఇన్ఫెక్షన్స్ బారిన పడుతున్నామని ప్రజలు అంటున్నారు.

## విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

▶ **కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులవృత్తిదారుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించారని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ ,. ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేమండ్ టెక్స్ టైల్స్ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చట్టం, వనస్థలిపురం :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో ఏకే ఫ్యాషన్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన రేమండ్ టెక్స్ టైల్స్ షోరూం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,బి ఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ,వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు రేమండ్స్ షోరూంను అందుబాటులో తేవడం సంతోషకరమని తెలిపారు. బి.ఎన్.రెడ్డి నగర్ లో రేమండ్ షోరూంను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. నిర్వాహకులు అమిత్ రెడ్డి మాట్లాడుతూ.. వినియోగదారులందరికీ నాణ్యతతో కూడిన వస్త్రాలను సరసమైన ధరలకు అందించేందుకు షోరూం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో షోరూం యజమాని అమిత్ రెడ్డి, లింగస్వామి,విజయ్ కుమార్, రాజేష్, మధుకర్ గౌడ్, అరుణ్ జోగి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం సెక్రటరీ, పవన్ రెడ్డి, నాయకులు కిషోర్, డివిజన్ బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ఆర్ అండ్ బి రోడ్లను సైతం ఆక్రమణ..!



**చట్టం :** జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామపంచాయతీలో ఆర్ అండ్ బి రోడ్లు ఆక్రమణ. వివరాల్లోకెళితే జంగారెడ్డిగూడెం నుండి ఏలూరు ప్రధాన రహదారి నిత్యం వేల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రోడ్డు గురవాయిగూడెం గ్రామపంచాయతీ లో కొంతమంది ఆర్ అండ్ బి రోడ్డును సైతం ఆక్రమిస్తూ షెడ్యూల్ నిర్మిస్తున్నారు. అంతేకాకుండా మద్ది ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలో కూడా రోడ్లు పైన వ్యాపారాలు చేయడం వలన వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కనుసన్నులలో ఈ ఆహారంతో జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి గతంలో నల్లజర్ల మండలం లో అనేక ఆరోపణలు ఎదుర్కొని....? గురవాయిగూడెం గ్రామపంచాయతీకి ప్రమోషన్ పై వచ్చినట్లు సమాచారం...? ఇక్కడ కూడా పారిశుద్ధ్య లోపించి, పంచాయతీలోని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా కానీ పట్టించుకోని వైనం..? నల్లజర్ల మండలంలో పారిశుద్ధ్య లోపం మరియు పంచాయతీ లో జనరల్ ఫండింగ్ మరియు 15 ఫైనాన్స్ లో అవకతవకలు జరిగాయని...? సమాచారం. అయినా కానీ తన వ్యవహార శైలిలో ఏమాత్రం మార్పు రాలేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి గురువాయిగూడెం గ్రామపంచాయతీలో నెలకొన్నటువంటి అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టి .. పారిశుద్ధ్య లోపం లేకుండా చూస్తారని...!నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కార్యదర్శులపై చర్యలు చేపడతారా ...?

## బౌద్ధ విహారాలు బౌద్ధులకే అప్పగించాలి



**చట్టం కోరుట్ల :** బీహార్ రాష్ట్రం,బౌద్ధ గయా లో బుద్ధుడు సంపూర్ణంగా జ్ఞానం పొందిన బోధి వృక్షం వద్ద,బౌద విహారంలో బుద్ధుడు జ్ఞానోదయం పొందిన స్థలం కబ్జా చేయడానికి, బుద్ధుడు విష్ణువు అవతారంగా తప్పుడు ప్రచారం చేసే, 1949 BT చట్టం తీసుకువచ్చి, ఐదు గురిని హిందువులను పెట్టి నలుగురిని బౌద్ధలను సభ్యులనుగా పెట్టి బీహార్ రాష్ట్రము బౌద్ధ గాయలో విహార్ ను హిందూవులు ఆక్రమించుకున్నారు,బౌద్ధ విహార్ లో హిందూ ఆధిపత్యం పై వెతిరేకిస్తూ 1891 దమ్మాపాల్ అనే శ్రీలంక దేశాస్తుడు వెతిరేకిస్తూ పోరాటం చేశాడు. ఇపుడు బౌద్ధ గయాలో ముక్తి అందోల్ పేరుతో పోరాటం నడుస్తుంది. నేడు పోరాటం తీవ్ర స్థాయికి చేరుకుంది, దేశ వ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంది, అందులో భాగంగా ముక్తి ఆందోళనకు మద్దత్తు ఇస్తూ బుద్ధిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ BIN, నవయాన బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మెట్ పల్లి లోని మహాత్మా జోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన తెలపడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో నవయాన బుద్ధిస్ట్ సొసైటీ గౌరవ అధ్యక్షులు దయ్య రాజారాం, BIN & నవయాన బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు నీరటి నరేందర్, అంబెడ్కర్ సంఘ నాయకులు మాజీ వైస్ రాసామళ్ళ సురేష్, సొసైటి సభ్యులు మద్దెల లక్పత్తి, దయ్య రఘువీర్, అంబటి రాజేంధర్, బత్తుల వెంకటేష్, దాసరి అరుణ్, నీరటి మాధవన్, బురం తరుణ్, పి పి,సుమిత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా బిజెపి సంబరాలు



**చట్టం న్యూస్ జహీరాబాద్:** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో అంజి రెడ్డి ఎమ్మెల్సీ గెలుపు సంబరాలు జహీరాబాద్ పట్టణంలో శ్రేణులు టపాకాయలు పేల్చి, స్వీట్స్ పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జగన్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, విజేందర్ రెడ్డి, సుధీర్ భండారి, జనార్ధన్ రెడ్డి, బీజేపీ నాయకులు సోమ అనిల్ ,నరేష్ పాటిల్, సురేష్ పూరి, మఠం విశ్వనాథ్, అప్పం రమేష్, అరుణ్ కుమార్, బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, బండి వెంకట్ , అర్చన శారద ఉమారాణి, ప్రీతి సుధాం నిర్మల, గడ్డం శ్రీధర్, నామాల సునీల్, గొల్ల రాజు, ఎర్రగోల్ల శ్రీనివాస్ ,రుషభ్, రాజు యాదవ్, అఖిలేష్ యాదవ్, బస్వరాజ్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి ...

▶ **జిల్లా ఎస్పీ సింధు శర్మ..**




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూశర్మ ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా పోలీస్ అధికారులతో గురువారం నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలన్నారు. నేరాల నివారణ, నేర చేదనే లక్ష్యంగా పనిచేయాని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు 3 జేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిల యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పీ సింధు శర్మ ప్రశంష పదాలను అందజేయడం జరిగింది వారిలో 1. ఎస్.ల్ ఎస్సై మాచారెడ్డి, 2. గంగారెడ్డి ఏఎస్ఐ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్, 3. ప్రియాంక ఉమెన్ కానిస్టేబుల్ బిక్నూర్.బిక్నూర్.4. రాములు కానిస్టేబుల్ బిబిపేట్, 5. విజయ్ కానిస్టేబుల్ కామారెడ్డి, 6. శిరీష ఉమెన్ కానిస్టేబుల్ దేవునిపల్లి, 7.నవీన్ కానిస్టేబుల్ దేవునిపల్లి 8. శ్రీనివాస్ సదాశివ నగర్ పోలీస్ స్టేషన్, 9. సాయిబాబా తాడ్వాయి పోలీస్ స్టేషన్,10. భవిత ఉమెన్ కానిస్టేబుల్, 11. చంద్రయ్య కానిస్టేబుల్ నాగిరెడ్డిపేట్, 12., రవీందర్ కానిస్టేబుల్ పెద్ద కొడంగల్,13. నదీమ్ కానిస్టేబుల్ బిచ్కుంద,14. వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ నసరూళ్ళబాద్, 15. జావిద్ కానిస్టేబుల్ నసరూళ్ళబాద్ గార్లకు ఎస్పి మేడం ప్రశంష పత్రాలను అందజేస్తూ అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ఎసీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డీఎస్పీలు సత్యనారాయణ,3రాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, డిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు, ఆర్ఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా టీచర్ అన్నపూర్ణకు జాతీయస్థాయి ప్రేరణ పురస్కారం



**చట్టం రామగుండం :** యోగ సీనియర్ శిక్షకురాలీగా అనేక అవార్డులు సన్మానాలు పొందిన టీచరుగా సదాశయ ఫౌండేషన్ నగర అధ్యక్షురాలిగా వీహెచ్పి జిల్లా సహ సంయోజతగా మగువ లైన్స్ క్లబ్ మెంబర్గా సామాజిక సేవలు అంది స్తున్న అన్నపూర్ణ మేడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్లోని వినిశెట్టి జగదీశ్వరయ్య స్మారక సేవా సమితి ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ స్థాయి ప్రేరణ పురస్కార గ్రహీతగా సేవలందిస్తున్న అన్నపూర్ణ మేడం పై తెలుగు వార్త ప్రత్యేక ఫోకస్ .... కాజీపేట పట్టణంలో వెంకటలక్ష్మి వెంకటాద్రిల కుమార్తెగా జన్మించిన అన్నపూర్ణ చిన్నప్పటినుండి చదువులో సాంస్కృతిక కార్యక్రమాల్లో సాహిత్యంలో ఇతర కరికులాల్లో శ్రద్ధ వహిస్తూ ముందుకు సాగుతూ వరంగల్లో ఫార్మసీ పూర్తి చేసిన అనంతరం వివాహ బంధంతో గోదావరిఖనిలో స్థిరపడిన ఈ టీచర్ డిగ్రీ గోదావరిఖనిలో పూర్తి చేసింది. యోగాలో టిటిసి పూర్తి చేసి ఉత్తరాఖండ్ రాందేవ్ బాబా వద్ద బెంగళూరు వివేకానంద సెంటర్లో యోగాపై ట్రైనింగ్ పూర్తి చేసింది. మొదటి యోగా గురువు భిక్షమయ్య గురువు దగ్గర యోగా అధ్యయనం ప్రారంభించింది ప్రస్తుతం 20 సంవత్సరాల నుండి రామగుండం సింగరేణి రీజియన్ లో అలాగే ఎన్టీపీసీ ఏరియాలో ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వివిధ చోట్ల యోగా క్లాస్ నిర్వహిస్తూ వేలాదిమంది యోగ విద్యార్థులను తయారు చేసిన ఘనత కలిగి ఉంది. యోగ శిక్షణ తీసుకున్న వారిలో దాదాపు ఇప్పటివరకు 400 మంది యోగ మాస్టర్లుగా సర్టిఫికెట్ను అందించారు. అందులో ప్రస్తుతం 20 మంది యోగ టీచర్లుగా పలు పాఠశాలలో యోగ తరగతి నిర్వహిస్తూ జీవనోపాధిని కూడా పొందుతున్నారు. సింగరేణి సంస్థ ద్వారా శారద నగర్ ఏరియాలో ఎన్టిపిసి పరిసరాల్లోని గురుకుల ఇతర పాఠశాలలో యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఆరు చోట్ల యోగ టీచర్గా అవార్డులు రివార్డులు పొంది ప్రస్తుతం అలుపెరుగని యోగా టీచర్ గా చేస్తున్న సేవలను గుర్తించిన వరంగల్ వినిశెట్టి జగదీశ్వరయ్య స్మారక సేవా సంస్థ గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి ప్రేరణ పురస్కార గ్రహీతగా అవార్డును అందుకోవడం జరిగింది. అలాగే ఉత్తర ప్రదేశ్ శాంతి ఫౌండేషన్ ద్వారా ఇంటర్నేషనల్ ఆఫ్ ఉమెన్ అవార్డు కూడా పొందారు...ఒక యోగాలోనే కాకుండా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర శరీర అవయవ దానాలపై స్థానికుల్లో అవగాహన కల్పిస్తూ,వారు తామంతట తాము ముందుకు వచ్చి తమ అవయవాలను దానం ఇవ్వడానికి కావలసిన అవగాహన కల్పించడంలో ఉత్తమరాలుగా కొనసాగుతూ వస్తుంది. విశ్వహిందూ పరిషత్ ద్వారా జిల్లా సహ సామ్యూజిత పదవిలో ఉండి హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కాకుండా వీహెచ్పీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ, మహిళల్లో హిందూ సాంప్రదాయంపై చైతన్యం తీసుకురావడంలో ప్రథమరాలుగా కొనసాగుతూ వస్తుంది అలాగే లైన్స్ క్లబ్ మగువా ఆర్గనైజేషన్లో సభ్యురాలుగా సేవలందిస్తూ మహిళలను సామాజిక సేవా దృక్పథంలో ముందుకు వచ్చేలా పేదవారికి నిరుపేదలకు ఉచిత సేవలు అందించడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలలో అల్పాహార కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ఈ ప్రాంత ప్రజల్లో ఒక మంచి పేరు దక్కించుకున్న అన్నపూర్ణ ఈనాడు ఎవరికి కనిపించినా యోగ టీచర్గా నమస్కారాలను పొందుతూ అవార్డు రివార్డులను పొందుతూ తన కుటుంబ జీవన విధివిధానాలలో ఉత్తమ ఇల్లాలుగా కొనసాగుతున్న తీరుపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి ఉత్తమరాలకు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డులు రివార్డులు పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**చట్టం శంషాబాద్ :** శంషాబాద్ మండల్ పెద్ద షాపూర్ గ్రామంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ హైస్కూల్ యాజమాన్యం వారు గత మూడు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. గురువారం ముగింపు కార్యక్రమం సందర్భంగా శాసనసభ్యులు టీ. ప్రకాష్ గౌడ్, ముఖ్య అతిథులు హాజరవడం జరిగింది. అనంతరం విజేతలుగా గెలిచిన జట్టులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువకులలో ఉత్తేజపరిచేటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి ఎస్విపి హై స్కూల్ యాజమాన్యం వారిని అభినందించారు. ముందు ముందు ఇంకా జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ఇట్లాంటి క్రీడా పోటీలను నిర్వహించేందుకు నా వంతు సహకారంగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్, గుడాల కృష్ణ, శ్రీధర్,కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, ఆనంద్త పాల్గొన్నారు.

## నరేందర్ మహారాజ్ ఆశీర్వాదంతీసుకున్న మాజీ ఎమ్మెల్యే



**చట్టం బిచ్కుంద;**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని దోస్పల్లి గ్రామం తెలంగాణ ఉప పీఠంలో నిర్వహిస్తున్న సమస్య మార్గదర్శన్ కార్యక్రమంలో నరేందర్ మహారాజు భక్తులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే పాల్గొని స్వామీజీ వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## రక్తానికి ప్రత్యామ్నాయ మార్గం లేదు...




**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో కావ్య (28) గర్భస్రావం కావడంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలున్న సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఇప్పటివరకు కనుగొనలేకపోవడం జరిగిందని మానవత్వంతో ముందుకు వచ్చి సకాలంలో రక్తాన్ని అందజేసినప్పుడే ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ సమస్యలు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందన్నారు. రక్తదాత ప్రసాద్ కు జిల్లా రెడ్ క్రాస్ పక్షాన,ఐవిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

## 56వసారి రక్తదానం చేసిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసార్ల శ్రీకాంత్ రెడ్డి గురువారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 56వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు పడిపోవడంతో ఆయనను సంప్రదించగా రక్తదానం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయాలని సూచించారు.

## వర్ధంతి సభను జయప్రదం చేయండి



**చట్టం బీబీపేట్ :** సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతిసభ పోస్టర్లను ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి, అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. కామ్రేడ్ రవన్న సుదీర్ఘకాలం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు, నిరుపేద గిరిజనేతరకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న మార్గదర్శకత్వం అపూర్వమైందన్నారు. రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా మన దేశముందని, భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా, నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన నాయకుడన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని ఆశించారని, తద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని కామ్రేడ్ రవన్న సిద్ధాంతికరించారన్నారు. నేడు దేశంలో మనవాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో శ్రామిక, కష్టజీవుల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమన్నారు. కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. కామ్రేడ్ రవన్న వర్ధంతి సభను విప్లవాభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్యదర్శి సాయన్న, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.సంధ్యారాణి, నాయకులు అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన కాలనీ వాసులు

**చట్టం నేరడిగొండ :** మండల కేంద్రంలోని మండల ఆఫీస్ కాలనీ వాసులు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, ఎస్ కే బాబా, కాలనీవాసులు వజీర్, సల్మాన్, గణేష్, చరణ్, పవన్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
07.03.2025


# పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలి

▶ **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**చట్టం, నిర్మల ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్, టేబుల్స్, పటాలు, తదితర విషయాలలో విద్యార్థులకు మెలుకువను నేర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి




**చట్టం కామారెడ్డి :** జిల్లా ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ( SP Sindhu Sharma) పేర్కొన్నారు. గురువారం కామారెడ్డి పోలీస్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలని ఆదేశించారు. పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి పనిచేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలని అన్నారు. నేరాల నివారణ , నేర ఛేదనే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్( Investigation) , స్టేషన్ మేనేజ్‌మెంట్ ( Management) తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని తెలిపారు. కొత్త కేసులతో పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ వాటిని పరిష్కరిస్తూ కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవి ల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. విధుల్లో ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులు , సిబ్బందికి ఎస్పీ ప్రశంష పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి , డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీఐలు, ఆర్ఐలు ఎస్సైలు , కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పడకల దవఖాన దేవుడెరుగు.. ముందు వైద్యులను నియమించండి కోదాడ




**చట్టం:** నిరుపేదలకు వైద్య సేవలు అందించాల్సిన కోదాడలోని 30 పడకల దవఖాన వైద్యుల కొరతతో కునారిల్లుతుంది. ఈ దవాఖానాను వంద పడకల ఆస్పత్రిని చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో గొప్పలు చెప్పింది.. ముగ్గురు మంత్రులు వెళ్లి ఆస్పత్రి పనులకు శంకుస్థాపన చేశారు. వంద రోజుల్లోనే ఆస్పత్రి పనులను ప్రారంభిస్తామని చెప్పారు. కానీ ఏడాది పూర్తయినా ఇప్పటివరకు అక్కడ తట్టెడు మట్టి పోసింది లేదు. పైగా దీన్ని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడం పక్కనబెడితే.. అసలు ఆస్పత్రిలో ఉండాల్సిన కనీస వైద్యులను కూడా రిక్రూట్ చేయడంలో కాంగ్రెస్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో 16 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సిన ఈ ఆస్పత్రిలో కేవలం నలుగురు వైద్యులు మాత్రమే సేవలందిస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ.. హకీంపేటలో భూసేకరణపై స్టే ఇచ్చిన హైకోర్టు



**చట్టం:** సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో ఇండస్ట్రీయల్ పార్క్ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి, రోటిబండతండా, పులిచర్లకుంటతండా పరిధిలో సుమారు 1358.37 ఎకరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి అల్లుడు కంపెనీ కోసం భూసేకరణ అంటూ ఆరోపణలు రావడం, లగచర్ల రైతుల పోరాటం నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల, పోలేపల్లిలో ఫార్మా విలేజ్ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించింది. ఈ క్రమంలోనే మళ్లీ ఇండస్ట్రీయల్ కారిడార్ పేరిట హకీంపేటలో భూసేకరణ చేయడానికి సిద్ధమైంది. దీంతో పలువురు రైతులు భూసేకరణకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. భూసేకరణ ప్రక్రియకు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తదుపరి విచారణను వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది.

## అప్పుల బాధతో రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం..



**చట్టం ఆదిలాబాద్:** వ్యవసాయం రైతుకు భారంగా మారుతుంది. అటు ప్రకృతి కన్నెర్ర.. ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఆత్మహత్య బాట పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ మండలంలో ఓ రైతు దంపతులు అప్పుల ఇబ్బంధులతో ఆత్మహత్యకు ఒడిగట్టారు. వీరిలో భర్త మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉంది.మండలంలోని వడూర్‌కు చెందిన ఆడెపు పోశెట్టి(60), ఇందిరా(52) అనే రైతు దంపతులు ఆర్థిక సమస్యల కారణంగా పురుగుల మందు ( Festicide ) తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. పోశెట్టి మరణించగా భార్య ఇందిరాను చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి దంపతులకు మూడెకరాల భూమి ఉండగా ఇటీవల పత్తి కంది పంటలను సాగు చేశారు.వీరికి రెండు లక్షల 30 వేల వరకు అప్పులు ఉన్నాయి. పంట నష్టంతో పాటు వారికి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సైతం మాఫీ కాలేదు. ఇటీవల ఇద్దరు కూతుర్ల వివాహం చేయడంతో పాటు, నూతన గృహం సైతం నిర్మించినట్లు స్థానికులు తెలిపారు.

## ఖాళీ ఇండ్లను అర్హులకు కేటాయించాలి

▶ **యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**



**చట్టం, కోరుట్ల :** పట్టణంలోని అర్బన్ కాలనీ, యాసీన్ గుట్ట, మాదాపూర్ కాలనీ, అల్లామియా గుట్ట ప్రాంతాల్లో నిర్మించబడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అనేక గృహాలు ఇప్పటికీ ఖాళీగా ఉండటంతో, అర్హులైన నిరుపేదలకు వాటిని తక్షణమే కేటాయించాలని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ కోరుట్ల ఆర్డీఓ దివాకర్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న కొంత మందికి మరోసారి గృహాలు కేటాయించబడ్డాయి. మరికొందరికి అయితే రెండు ఇండ్లు మంజూరయ్యాయి. అయితే, అసలు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు మాత్రం గృహానికి నోచుకోలేకపోవడం అత్యంత బాధాకరం." అని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా జరుగుతున్న ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని ముజాహిద్ పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఇండ్లను సత్వరమే అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని, ఈ కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. "అవసరమైతే మా సంస్థ పూర్తిగా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంది." అని ఆయన స్పష్టం చేశారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సంస్థ ప్రతినిధులతో చర్చించేందుకు ముందుకు రావాలని ముజాహిద్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని, సమస్య పరిష్కారం కోసం మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పేట భాస్కర్. ప్రజా సంఘాల అధ్యక్షుడు. సీపీఎం జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు. చెన్న విశ్వనాథం, జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ ఇలియాస్ ఖాన్,ఇట్యాల రాజేందర్ గంగాపుత్ర సంఘం నాయకుడు. సోషల్ ఆక్టివిస్ట్ అబ్దుల్ రహీం, అబ్దుల్ బారి. ముజఫర్ మొహియుద్దీన్ హైదర్. పాల్గొన్నారు.

## టీఎస్ ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..




**చట్టం నల్గొండ:**తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ఐసెట్ 2025 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ వచ్చేసింది. ఇవాళ నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీఎస్ ఐసెట్ కన్వీనర్, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవిలు విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారంతో నల్గొండ నుండి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టీఎస్ ఐసెట్ 2025 26 ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 10న ప్రారంభమై మే 3 తో ముగుస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సంబంధిత అర్హత కలిగిన విద్యార్థులంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ డాక్టర్ వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంబీఏ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మీప్రభ ,డాక్టర్ శ్వేత, డాక్టర్ జే.సురేష్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రియ, కామర్స్ విభాగం ప్రొఫెసర్లు సరిత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ముర్మూరు లిఫ్ట్‌తో.. నెరవేరనున్న కేసీఆర్ జల సంకల్పం



**చట్టం పెద్దపల్లి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జల సంకల్పం త్వరలోనే నెరవేరనుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో సర్వస్వం కోల్పోయినా.. ప్రాజెక్టు కట్టిన ఆ ప్రాంతంలోని రైతాంగానికి చుక్క నీరు సాగు దక్కని పరిస్థితుల్లో ఆ ప్రాంత భూమును సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన పథకమే ముర్మూరు ఎత్తిపోతల. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను 'తలాపునా పారుతుంది గోదారి.. నీ సేలు నీసెలుకా ఎడారి.. రైతన్న నీ బతుకు అమాసా.. ఎన్‌టిపీసి చూస్తోంది తమాషా' అని ఎలుగెత్తి చాటిన ముర్మూరు ముద్దుబిడ్డ మల్లా ఒజ్జల సాదాశిడి పాట యావత్ తెలంగాణను కదిలిస్తే.. దీపం కింద చీకటిలా.. తెలంగాణకే నిండుకుండగా ఉన్న ఎల్లంపల్లి ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు 2018వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 90కోట్ల వ్యయంతో ముర్మూరు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలాల్లోని 13,396ఎకరాల సాగు లక్ష్యంగా ఈ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. 2018లో అంతర్గాం మండలం ముర్మూరులో హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై స్కీం ప్రారంభం సందర్భంగా ఈ ఎత్తిపోతల పథకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికల సమయం వరకూ దాదాపుగా 90శాతం పనులు పూర్తికాగా ఎన్నికల కోడ్‌తో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. తాజా ఈ ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేసింది. గత మూడు రోజులుగా ఎత్తిపోతల ట్రయల్ రన్‌ను నిర్వహిస్తున్నారు.

## బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ



**చట్టం బిచ్కుంద :** పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అయినటువంటి చిన్నమలై అంజి రెడ్డి ఘనవిజయం సాధించిన సందర్భంగా గురువారం బిచ్కుంద మండలం కేంద్రం లో గాంధీ చౌక్ నుండి డీజే పాటలతో సంబరాలు జరుపుకుంటూ వీధుల గుండా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బస్టాండ్ చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి మీటాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షురాలు బిజెపి, జుక్కల్ నియోజకవర్గం ఇన్చార్జ్ అరుణ తార పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిచ్కుంద మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు మాట్లాడుతూ MLC, పట్టబద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు, తెలియజేసరూ రానున్న స్థానిక ఎన్నికల్లో ZPTC, MPTC, సర్పంచ్ ఎన్నికల్లో విజయం కేతనం ఎగురవేస్తాం, అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ నిధి నిరుపేదలకు వరం

**నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి**



**చట్టం న్యూస్, శివ్వంపేట ;**ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు వరంగా నిలుస్తుందని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కె, పోచమ్మ హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, సహకారంతో పోచమ్మ,కు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అట్టడుగు వర్గాల పేదల కు, ఉన్నతమైన వైద్యం పొందడానికి చేయూతగా నిలుస్తుందని అన్నారు. పేదలు ఎటువంటి అనారోగ్యానికి గురైన సీఎంఆర్ఎఫ్ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అనూష అశోక్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



**చట్టం / పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికుడా మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన నాగుర్ల అరుణ బాయి బాబు రావు దంపతుల కుమారుడు వినీత్ సాదన ల వివాహ వేడుకలో మాజీ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్ రావు జెండా రాజేష్ జుపాక బాస్కర్ నాగుర్ల సంతోష్ ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

## పత్రికా ప్రకటన



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** భవిష్యత్తులో డీలిమిటేషన్ ద్వారా అనేక మార్పులు దక్షిణాది రాష్ట్రాలు ఎదుర్కొంటాయని ప్రముఖ సాహితీవేత్త డా.చిటికెన కిరణ్ కుమార్ అన్నారు. భారతదేశ జనగణన ఆధారితంగా డీలిమిటేషన్ ( నియోజకవర్గాల పునఃర్విభజన ) జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసర్చ్ ఫోరం సభ్యుడు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో జనాభా ప్రాతిపదికన ప్రధానంగా నిర్ణయించే ఈ విభజన విషయంలో అత్యధిక జనాభా ఉత్తర భారత దేశంలో గల రాష్ట్రాలలో కల్గిన కారణంగా గతంలో కంటే నేడు అనేక మార్పులు జరుగుతాయన్నారు. సాధారణంగా ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు సంఖ్య ఆధారితంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు కేటాయింపులు జరుగుతాయిని చెప్పవచ్చన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో తక్కువ జనాభా పెరుగుదల కారణంగా పది శాతం మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీ నియోజకవర్గాల స్థానాలు పెరిగే అవకాశం ఉన్నాయని. దక్షిణ భారతదేశంలో కంటే తొంబయి శాతం అధికంగా ఉత్తర భారత దేశంలో నియోజకవర్గ స్థానాలు పెరుగుతున్నాయన్నారు. ఈ విధంగా డీలిమిటేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు, నియామకాల విషయంలో గతంలో కంటే ప్రస్తుతం అనేక మార్పులు జరిగే సూచన వ్యక్తం అవుతున్న సందర్భంగా దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక ప్రణాళికా బద్ధమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్సీ సీట్లు కైవాసం చేసుకున్న బిజెపి



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని బిజెపి నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి. మండల బిజెపి అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ ని తిరస్కరించి బిజెపి అభ్యర్థులకు పట్టం పట్టడం కాంగ్రెస్ అసమర్ధత అబద్ధపు పాలనకు నిదర్శనం అని గెలిచిన ఒకటిన్నర సంవత్సరంలోనే ఈ చేతగాని కాంగ్రెస్ పాలన వ్యతిరేకంగా బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించిన టీచర్లకు గ్రాడ్యుయేట్స్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు మావేనని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండల మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న మాట్లాడుతూ ఇటీవల జక్రాన్ పల్లి మండలంలో సాంక్షన్ అయిన జోహార్ నవోదయ కేంద్రీయ విద్యాలయం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ కు తరలించడానికి ప్రయత్నిస్తున్నందుకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు డక్రాన్ పల్లిలో నవోదయ పాఠశాల నిర్మించేంతవరకు రూరల్ బిజెపి నాయకులు పోరాటం ఆగదని నాయుడు రాజన్న గుర్తు చేశారు. మనకొచ్చిన నవోదయ పాఠశాలలను చేతగానితనంతోని వదిలేశారని ఎమ్మెల్యే పై దుమ్మెత్తి పోశారు చెప్పిన ఆరు గ్యారెంటీలో ఒకటి కూడా ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటివరకు ఏ రైతుకు రుణమాఫీ పూర్తిగా కాలేదని రైతు భరోసా ఇప్పించలేదని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు ఇకనైనా ఒంటెద్దు పోకడలు మానుకొని రైతులను ఆదుకోవాలని లోలం సత్యనారాయణ గుర్తు చేశారు ఎక్కడ చూసినా రైతులను పట్టించుకునే నాధుడు లేదని ఆయన అన్నారు ఎమ్మెల్సీ స్థానాలు గెలిచినందుకు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వాసు బిజెపి మహిళ అధ్యక్షురాలు సవిత గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రావణ్, రవి, గోపి, భాస్కర్, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## అడుగంటుతున్న భూగర్భజలాలు.. ఆందోళనలో అన్నదాతలు




**చట్టం పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో అన్నధాతలు సాగు కష్టాలు అనుభవించక తప్పడం లేదు. మార్చిలోనే ఎండలు మండిపోతుండటం, తలాపునున్న గోదావరి ఎడారిగా మారడంతో రోజు రోజుకు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా.. మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో సాగు కష్టాల్లో, ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపోవడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.

## ముర్మూరు లిఫ్ట్‌తో.. నెరవేరనున్న కేసీఆర్ జల సంకల్పం



**చట్టం పెద్దపల్లి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జల సంకల్పం త్వరలోనే నెరవేరనుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో సర్వస్వం కోల్పోయినా.. ప్రాజెక్టు కట్టిన ఆ ప్రాంతంలోని రైతాంగానికి చుక్క నీరు సాగు దక్కని పరిస్థితుల్లో ఆ ప్రాంత భూమును సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన పథకమే ముర్మూరు ఎత్తిపోతల. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను 'తలాపునా పారుతుంది గోదారి.. నీ సేలు నీసెలుకా ఎడారి.. రైతన్న నీ బతుకు అమాసా.. ఎన్‌టిపీసి చూస్తోంది తమాషా' అని ఎలుగెత్తి చాటిన ముర్మూరు ముద్దు బిడ్డ మల్లా ఒజ్జల సాదాశిడి పాట యావత్ తెలంగాణను కదిలిస్తే.. దీపం కింద చీకటిలా.. తెలంగాణకే నిండుకుండగా ఉన్న ఎల్లంపల్లి ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు 2018వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 90కోట్ల వ్యయంతో ముర్మూరు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలాల్లోని 13,396ఎకరాల సాగు లక్ష్యంగా ఈ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. 2018లో అంతర్గాం మండలం ముర్మూరులో హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై స్కీం ప్రారంభం సందర్భంగా ఈ ఎత్తిపోతల పథకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికల సమయం వరకూ దాదాపుగా 90శాతం పనులు పూర్తికాగా ఎన్నికల కోడ్‌తో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. తాజా ఈ ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేసింది. గత మూడు రోజులుగా ఎత్తిపోతల ట్రయల్ రన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ వేసవి నుంచే సాగు నీటి అవసరాలను తీర్చే విధంగా చర్యలు చేపట్టనున్నారు. త్వరలోనే ఈ ఎత్తిపోతల పథకాన్ని సాగుకు అంకితం చేయనుండటంతో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది. జలస్వాప్నికుడు కేసీఆర్ దూరదృష్టితోనే తమ ప్రాంతం సస్యశ్యామలం కాబోతున్నదని రైతన్నల్లో ఆనందం వ్యక్తం అవుతున్నది.

## కొమరయ్య, అంజిరెడ్డికి ప్రధాని మోదీ అభినందన..



**చట్టం న్యూఢిల్లీ:** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ (BJP) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా ఆ పార్టీకి చెందిన అభ్యర్థులు ప్రత్యర్థులను మట్టికరిపించారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ (PM Modi) అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు.కరీంనగర్‌ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీకాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు. వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

## హత్య కేసు.. యూఏఈలో ఇద్దరు భారతీయులకు ఉరిశిక్ష



**చట్టం :**యూఏఈ లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష పడింది. వేర్వేరు హత్య కేసుల్లో దోషులుగా తేలడంతో ఇద్దరు వ్యక్తులకు ఉరిశిక్ష అమలు చేశారు. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. నిందితులు కేరళకు చెందిన మహమ్మద్ రినాష్ అరంగిలోట్టు, మురళీధరన్ పెరుమ్‌తట్ట వలప్పిల్‌గా పేర్కొంది. యూఏఈ వాసిని హత్య చేసిన కేసులో మహమ్మద్ రినాష్ దోషిగా తేలాడు. ఇక మురళీధరన్‌కు ఓ భారతీయుడిని హత్య చేసిన కేసులో శిక్ష పడింది. ఇద్దరికీ మరణశిక్ష విధిస్తూ యూఏఈలోని అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ కాసేషన్ తీర్పు వెలువరించింది. శిక్ష అమలుపై యూఏఈ అధికారులు ఫిబ్రవరి 28న భారత రాయబార కార్యాలయానికి సమాచారం అందించారు. వీరిద్దరికీ అవసరమైన దౌత్య, న్యాయ సాయం అందజేసినట్టు విదేశాంగశాఖ వెల్లడించింది. మరణశిక్ష సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసినట్లు పేర్కొంది. రాయబార కార్యాలయం బాధిత కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది. అంత్యక్రియల్లో వారు పాల్గొనేలా చర్యలు తీసుకోనున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. కాగా, మూడు రోజుల క్రితం యూఏఈ జైలులో భారతీయ మహిళా షెహజాది ఖాన్‌కు ఉరిశిక్ష అమలు చేసిన విషయం తెలిసిందే. ఓ హత్య కేసులో ఆమెకు ఈ శిక్ష విధించారు. దాదాపు ఏడాది పాటు ఆమె న్యాయపోరాటం చేసినా ఫలితం లభించలేదు. ఫిబ్రవరి 15వ తేదీనే ఆమెను ఉరితీసినా.. ఆ సమాచారం ఆలస్యంగా వారి కుటుంబ సభ్యులకు చేరింది.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

- క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం, మెదక్ ప్రతినిధి :** ఈ వేసవిలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎస్సీ ట్రాన్స్కో శంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్స్ రవీంద్ర కుమార్, శివ దయాల్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సంబంధించి గ్రామస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగలన్నారు . త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి గృహిణులను అడిగి నీటి సరఫరా గురించి అడిగి వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు సాగాలన్నారు ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. వాతావరణ అసమతుల్యత వల్ల వర్షాలు పడే అవకాశం ఉంటే టార్ ఫ్లైన్ సీట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే దగ్గర త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు అందుబాటు ఉంచుకోవడంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ORS ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకుని సన్ స్ట్రోక్ సోకిన వారిని ప్రాథమిక చికిత్సలు ఎలా చేయాలనే దానిపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కర్స్ కు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలో మార్పులు చేయాలన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాపై మున్సిపాలిటీలు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఎదుర్కొంటే విద్యుత్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, డబ్ల్యూ ఎస్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై పట్టింపు లేదా.. నాలా కబ్జాపై వారం రోజులుగా కథనాలు.. అధికారుల్లో లేని చలనం



**చట్టం కమాన్ చౌరస్తా:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ మామిడికుంట చెరువు మత్తడి నాలా క్రమక్రమంగా కబ్జాకు గురవుతోంది. గతంలో చెరువులోకి ఎంత వరద వస్తే అంతే వరద బయటకు వెళ్లగా, నేటి పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. చెరువు కిందున్న నాలాను ఆనుకొని పలు వెంచర్లు ఉండగా, చెరువు నీరు వెళ్లే నాలాను సైతం తమ సొంత భూమి అని కొందరు వ్యక్తులు కూల్చుతున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం నాలా పూర్తిగా కబ్జా గురవుతుంది. అయితే, నాలా అంతా కబ్జా అవుతుండగా, వరద చెరువు నుంచి బయటికి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో స్థానిక కాలనీలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయి. ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో ఆక్రమణలు గురువుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే మామిడికుంట మత్తడి దొరికే క్రమంలో నాలా 20 నుంచి 25 ఫీట్ల వరకు ఉంది. ఆ నాలా వరంగల్ రూట్ హైవేకు చేదుకునే వరకు కేవలం రెండు ఫీట్ల వెడల్పుగా మారిపోయింది. ఈ విషయమై పలుమార్లు ముదిరాజ్ సంఘం నాయకులు, స్థానిక పలు కాలనీలకు చెందిన వాసులు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. అయినా భూమిని అధికారులు తమ విభాగం కాదు అంటే తమ విభాగం కాదు అంటూ చేతులు దులుపుకుంటున్నారు.వారం రోజులుగా వరుస కథనాలు...మామిడికుంట నాలా కబ్జాకు గురవుతున్న క్రమంలో వారం రోజులుగా వివిధ పత్రికలు, మాధ్యమాలలో వరుసగా కథనాలు ప్రచురితం అవుతున్నాయి. ఈ క్రమంలో ముదిరాజ్ కులస్తులు, స్థానిక కాలనీ వాసులు ఇప్పటికే పలమార్లు ప్రజాప్రతినితులు , అధికారులను సంప్రదించారు. ఎలక్షన్ కోడ్ ఉందంటూ అధికారులు ఫోన్లో కూడా రెస్పాండ్ కాకపోవడం, ఇరిగేషన్ అధికారులు మేము ఈ విషయమై మున్సిపల్ రెవెన్యూ అధికారులకు నివేదికలు పంపా మంటూ చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఒక్క అధికారి కూడా సైట్ దగ్గరగా విసిట్ చేసి కబ్జాదారులను మందలించిన దాఖలాలు లేవు. ఈ విషయంలో అధికారులకు ముడుపులు ముట్టాయా అంటూ స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి అధికారులు ఉంటే అభివృద్ధి ఎక్కడ జరుగుతుంది అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయండి.. టీఎస్ఆర్ఎస్‌సీఎల్ డైరెక్టర్‌కు వినతిపత్రం




**చట్టం హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని బండ్లగూడలో ఉన్న సద్భావన టౌన్‌షిప్ బీ బ్లాక్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ సంస్థ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. బీ బ్లాక్‌లో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. టౌన్‌షిప్‌లోని బీ బ్లాక్ లో తీవ్ర నీటి కొరత ఉన్నదని, ఈ నేపథ్యంలో బోర్లు వేయాలని కోరారు. గతంలోనూ ఈ అంశం గురించి ఫిర్యాదు చేశామని, కానీ ఎటువంటి మార్పు జరగలేదని వినతిపత్రంలో తెలిపారు. వేసవి సీజన్ నేపథ్యంలో నీటి కొరతను ఎదుర్కొనేందుకు తక్షణమే అదనపు బోర్లు వేయాలని బీ బ్లాక్ అసోసియేషన్ సభ్యులు ఆ వినతిపత్రంలో డిమాండ్ చేశారు.టౌన్‌షిప్‌కు చెందిన బ్లాకుల్లో సెక్యూర్టీ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. సీసీటీవీ నిఘా పరికరాలు, సెక్యూర్టీ డ్రెస్సింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో హామీ ఇచ్చినట్లుగా సెక్యూర్టీ రూమ్‌లను తక్షణమే నిర్మించాలన్నారు. ఏ, సీ బ్లాక్ సభ్యుల కోసం ప్రత్యేక ఆఫీసు రూం ఏర్పాటు చేశారని, అదే తరహాలో బీ బ్లాక్ కోసం కూడా ఆఫీసు రూమ్‌ను కేటాయించాలని ఆ లేఖలో కోరారు. మ్యాక్స్ సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం ఎన్వోసీ ఇవ్వాలని టీజీఆర్ఎస్సీఎల్ డైరెక్టర్‌ను అభ్యర్థించారు. టీఎస్ఆర్ఎస్సీఎల్ డైరెక్టర్‌ను కలిసినవారిలో బీ బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేశ్, జనరల్ సెక్రటరీ పవన్ కుమార్, ఈసీ సభ్యుడు కాజా మియా ఉన్నారు.

## టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు .. మా కృషికి గుర్తింపు దక్కిందన్న కేటీఆర్


**చట్టం :** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువత, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను గుర్తు చేశారు.

## కరీంనగర్‌లో విషాదం..పెళ్లికి పెద్దలు నిరాకరించారన్న బాధతో ప్రేమికుల ఆత్మహత్య



**చట్టం కరీంనగర్ :** నగరంలోని వావిలాలపల్లిలో విషాదం చోటు చేసుకుంది. చొప్పదండి మండలానికి చెందిన ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు.. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం..చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు.అయితే అలేఖ్య తల్లిదండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లిదండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్‌కు వచ్చి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే



**చట్టం:** కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ విమర్శలు గుప్పించింది. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని పేర్కొంది. రేవంత్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించింది.లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేసింది. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని తెలిపింది. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని తెలిపింది. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేసింది. ఈ మర్మం "భడే భాయ్ - ఈ చోటే భాయ్" కే తెలియాలని అన్నది.

## నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో మూడేండ్ల బాలుడు కిడ్నాప్..



**చట్టం నీలగిరి:** నల్లగొండ (Nalgonda) పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో మూడేండ్ల బాలుడు కిడ్నాప్ కలకలం సృష్టిస్తున్నది. హాస్పిటల్ ఆవరణలో ఆడుకుంటున్న అబు అనే మూడేండ్ల బాబును గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. మంగళవారం సాయంత్రం దవాఖాన ఆవరణలో వెతికిన బాలుడి తల్లిదండ్రులు ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బాలుడిని ఒక వ్యక్తి మాయమాటలు చెబుతూ ఫోన్లో మాట్లాడిస్తూ తీసుకెళ్తున్నట్టుగా హాస్పిటల్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు రికార్డుల్లో నమోదైంది. హాస్పిటల్ నుంచి బాలుడిని రైల్వే స్టేషన్ వైపు తీసుకెళ్లినట్టు గుర్తించారు. అయితే సీసీ కెమెరాల్లో దుండగుడు అక్కడికి వచ్చినట్టుగా ఎక్కడా కనబడలేదు. దీంతో బస్టాండ్ ఆవరణలో వెతికినా కూడా ఎక్కడ కూడా సీసీ కెమెరాల్లో బాలుడిని తీసుకెళ్తున్న ఫుటేజ్ లభ్యం కాలేదు. దీంతో బాలుడిని నల్లగొండ పట్టణంలోనే ఎక్కడో చోట దాచినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈనేపథ్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడిన పోలీసులు దుండగుడి కోసం గాలిస్తున్నారు. కాగా, గత మూడేండ్లుగా బాధిత కుటుంబం శహమున్నిసాబేగం, అహ్మద్ దంపతులు తమ కొడుకు అబూతో కలసి దవాఖాన ఆవరణలోనే జీవనం సాగిస్తున్నప్పటికీ అక్కడి సిబ్బంది వారిని గుర్తించకపోవడం గమనార్హం.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE,
WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,
EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM